Volume I-Issue X

# విద్యార్థి వెలుగు

OCTOBER - 2018



## ప్రార్థన...

సంపాదకీయం

## అనైతికత పెరుగుతుంది... మరి ప్రార్థన.....?

సెప్టెంబరు 6, 2018 భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా కొందరు అభివర్ణిస్తే దానిని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పుగా పేర్కొంది. అసహజ శృంగారాన్ని నేరంగా పరిగణించే IPC 377కు హేతుబద్ధత లేదని పేర్కొంటూ స్వలింగ సంపర్కం నేరం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా న్యాయమూర్తులు నారీమన్, చంద్రచుడ్, ఇందు మాల్హోత్రాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు నిచ్చింది.

“దుర్నీతి చేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తి హీనత మీదను, దుర్నీతి మీదను దేవుని కోపము పరలోకము నుండి బయలు పరచబడుచున్నది.” (రోమా 1:18)

“మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమ పరచలేదు. కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి.” (రోమా 1:21)

“ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను.” (రోమా 1:24)

“అందువలన తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావిక ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.” (రోమా 1:26,27)

‘దుష్కామప్రవర్తన’ అని, ‘హేయము’ అని లేవీయకాండములో వ్రాయబడింది.

క్రీ.శ. 57లో మూడవ మిషనరీ ప్రయాణంలో కొరింథు పట్టణము నుండి రోమా పట్టణంలో ఉన్న క్రైస్తవులకు లేఖ వ్రాస్తూ పౌలు పై విషయాలు పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో విపులీకరిస్తాడు. సత్యమును అనగా యేసుక్రీస్తు ప్రభువును నిరాకరించిన వారు, నిరాకరించకున్నా దేవునిగా అంగీకరించనివారు తమ జీవితాలను తమంతట తాముగా అపవిత్రతకు అప్పగించుకొనుటకు, అవాచ్యమైనది చేయుటకు త్వరపడినపుడు దేవుడు వారిని అటంకపరచడు. పాపమునకు తగిన ప్రతిఫలము పొందుటకు అనుమతిస్తాడు. చరిత్రలో జంట నగరాలయిన సొదొమ గొమొఱ్ఱా పట్టణాలు ఇందుకు సాక్ష్యం. వాటి పాపము బహుభారమైనదని బైబిలులో వ్రాయబడినది.


సెప్టెంబరు 28, 2018 హిందూ దినపత్రికలో హెడ్‌లైన్స్ చూచిన చాలా మంది నివ్వెరపోయారు. వ్యభిచారం నేరం కాదని సుప్రీంకోర్టు మరొక సంచలన తీర్పునిచ్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా, ఎ.ఎం. కన్విల్కర్, డి.వై. చంద్రచుడ్, ఇందు మాల్హోత్ర, రోహింటన్ నారీమన్ తో కూడిన ధర్మాసనం IPC 497వ సెక్షన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

తన ప్రజలు పరిశుద్ధంగా ఉండాలని, పరిశుద్ధతతో నడవాలని దేవుడు తన సేవకుడైన మోషే ద్వారా సీనాయి శిఖరాన పది ఆజ్ఞలు దయచేశాడు. మొదటి నాలుగు దేవుని యెడల జరిగించవలసినవి. మిగిలిన ఆరు మనుష్యుల పట్ల, వ్యక్తిగత పరిశుద్ధతకు సంబంధించినవి. 7వ ఆజ్ఞ అయిన “వ్యభిచరించకూడదు’ అనేది నాణానికి రెండు వైపుల ఉన్నట్లు అర్థమౌతుంది. ఈ ఆజ్ఞ మీరిన వ్యక్తి తన పరిశుద్ధతను కోల్పోవడం, తన ద్వారా మరొకరు కూడా అదే ఫలితాన్ని పొందడం చూస్తాము.

పౌలు థెస్సలోనికయ సంఘానికి వ్యక్తిగతమైన లేఖ రాస్తూ “మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము” (1 థెస్స 4:3) అంటాడు. పరిశుద్ధత దేవుని లక్షణం. దానిని ఆయన మానవునికిస్తుండగా అడ్డగించేది ప్రతిదీ దేవునికి వ్యతిరేకమైనదే. అది పాపము.

గత పక్షంలో జరిగిన నాలుగు సంఘటనలలో మనుష్యులు, ప్రదేశాలు, కారణాలు వేరైనా కారింది మాత్రం రక్తమే. న్యాయాన్ని, చట్టాన్ని తమ చేతులలోనికి తీసుకున్న మనుష్యులు సంచరిస్తున్న ఈ దినాలలో జరుగుతున్న సంఘటనలకు, వస్తున్న తీర్పులకు కారణం నీ, నా జీవితాలలో ఉండవలసినది, లేనిదేదైనా ఉందా ? నా, మన విశ్వాస జీవితంలో ప్రార్థనా శాతం ఎంత ? ప్రార్థించవలసిన సమయం వచ్చింది. యిర్మియా యెరూషలేము నాశనము గురించి ప్రవచనం ద్వారా ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. దేశము శిథిలమై పోయినదని నెహెమ్యా ఉపవాసముండి కన్నీరు విడుస్తూ ప్రార్థించాడు. దేవుని ప్రజల ఓటమిని చూచి యెహోషువా తన బట్టలు చింపుకొని, తల మీద ధూళి పోసుకొని, నేల మీద ముఖములు మోపుకొని దేవుని సన్నిధి లో నిలచి ప్రార్థించాడు. ఇది ప్రార్థనా సమయం. మనుష్యుల కొరకు, పాలకుల కొరకు, అధికారుల కొరకు ప్రార్థన చేద్దాం. అపవిత్రత, అన్యాయం పెరుగుతుంది అనడం కంటే నాలో ప్రార్థన భారం తగ్గిపోతుందని, మేలుకుని మెలుకువతో ప్రార్థించడానికి మనలను మనం అప్పగించుకుందాం!

“అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా మీరు స్వస్థ బుద్ధిగలవారై, ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి.” (1 పేతురు 4:7)



– యం. విజయ్ ప్రసాద్

OCTOBER 2018

విద్యార్థి వెలుగు

A publication of the UESI-TS Publication Trust

# contents

ప్రార్థన...ప్రార్థన...ప్రార్థన... | 4

ఉపవాస ప్రార్థన | 7

ప్రార్థన ధైర్యాన్నిస్తుంది | 9

'నెట్'లో చిక్కని చేప | 13

దేవుని సృష్టిపై క్రైస్తవుని దృష్టి | 22

శక్తివంతమైనది తల్లి ప్రార్థన | 24

## పాఠకుల అభిప్రాయాలు

మ్యాగజైన్ డిజైన్ చేయడం చాలా ప్రొఫెషనల్‌గా ఉంది. పంక్తుల మధ్య ఖాళీ చాలా బాగుంది. చదవడానికి ఇష్టంగా ఆశక్తిగా ఉంది.
**– సహో. వెంకట్. ఢిల్లీ**

'విద్యార్థి వెలుగు' క్రమంగా వస్తుంది. ఆర్టికల్స్ అందరి ఆత్మీయ ఎదుగుదలకు ఉపయోగకరంగా ఉన్నాయి.
**– సహో. రమేష్, కోదాడ**

'విద్యార్థి వెలుగు' మ్యాగజైన్‌ను రెగ్యులర్‌గా చూస్తున్నాను. ఆర్టికల్స్ బాగున్నాయి. సాహిత్య పరంగా మంచి పని చేస్తున్నారు.
**– సహో. స్టాన్లీ జోన్స్, మంచిర్యాల**

నాకు మన యు.ఇ.యస్.ఐ.-టి.ఎస్ మ్యాగజైన్ 'విద్యార్థి వెలుగు' అందడం లేదు. **– సహో. కె. వినోద్‌రావు, ఖాజీపేట**

క్రొత్త రచయితలను పరిచయం చేయండి. సమకాలీన సమస్యలను ఎత్తిచూపే కవితలకు ప్రాధాన్యత నివ్వండి.
**– సహో. పాల్ జాషువా, కర్నూలు**




## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura
A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to

Ph. 7386598974/ 8074042465

## TOPICS:

Nov - Social Media
Dec - Thanksgiving
Jan - Promise Keeping
Feb - Exams
March - Knowing and Doing God's Will

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
Members:
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com

ముఖచిత్ర కథనం



# ప్రార్థన... ప్రార్థన... ప్రార్థన.....

"దేవుని వాక్యం" ఎలా బ్రతకాలో చెబితే, "ప్రార్థన" అలా బ్రతుకుటకు సహాయం చేస్తుంది.

'ప్రార్థన' అనేది లగ్జరీగా మారిన దినాలు

'ప్రార్థన' కంటే ప్లానింగ్ మీద ప్రత్యేకతను కనుపరుస్తున్న సహవాసాలు

'ప్రార్థన' అనేది నాది కాదు ప్రక్కనున్న విశ్వాసిది అనే ధోరణులు

'ప్రార్థన' లేని పనికి ప్రాధాన్యత పెరిగిన పరిస్థితులు

'ప్రార్థన' అనేది పేపర్లోని పాయింట్లను చదవటం పరిపాటిగా మారుతున్న సమావేశాలు

'ప్రార్థన' అనేది ప్రార్థన సమావేశాలకే పరిమితమైన దినాలు

'ప్రార్థన' అనేది ఇంటి గోడలు కూడా దాటని వైనాలు

ప్రార్థన అంతా – నా పిల్లలు, నా కుటుంబం, నా ఉద్యోగం... అంతట 'నా'నే

ప్రతి పరిస్థితికి 'ప్రార్థన' అనేది చెల్లని విషయంగా అయిపోయి, సమస్యలలోనే 'ప్రార్థన' అనేది సర్వసాధారణం అయిపోయింది.

కానీ 'ప్రార్థన' అనేది పగిలిన హృదయాలు, నలిగిన మోకాళ్ళు, కారుతున్న కన్నీళ్ళ కలయిక అనేది నిత్య సత్యం ...

యేసుక్రీస్తు ప్రభువు $33^{1}/2$ సం॥లు జీవించి, $3^{1}/2$ సం॥లు మాత్రమే బోధించి ప్రపంచాన్ని ప్రభావితం చేయుటలో ఆయనకు ఆయనే సాటి... ఇంకెవ్వరు ఆయనకు పోటీ?

అంతటి ప్రభావితమైన జీవితం గల యేసుక్రీస్తు ప్రభువు జీవితం "ప్రార్థన"తో ముడిపడి ఉండటం మనల్ని ఆశ్చర్యపరచి, ఆలోచింపచేసే విషయం.

అంతటి గొప్ప దేవుడే 'ప్రార్థన' జీవితం కల్గి ఉంటే పాపులమైన, పనికిరాని పాత్రలమైన (మనం చాలాసార్లు ప్రసంగాలలో వాడేమాట) మనము ఇంకా ఎంత 'ప్రార్థన జీవితం' కలిగి ఉండాలి అనేది అత్యవసరంగా ఆలోచించాలి.

యేసుక్రీస్తు ప్రభువు జీవితంలో 'ప్రార్థన' సమయాలు గమనిస్తే...

"దినచర్య ప్రారంభములో ప్రార్థన
దినచర్య ముగింపులో ప్రార్థన
వేకువజామున ప్రార్థన
రాత్రివేళలలో ప్రార్థన
పరిచర్య ప్రారంభములో ప్రార్థన
పరిచర్య ముగింపులో ప్రార్థన
అద్భుతాలకు ముందు ప్రార్థన
అద్భుతాల అనంతరం ప్రార్థన
శిష్యులను ఎన్నుకోవటంలో ప్రార్థన
శిష్యులను పంపించుటలో ప్రార్థన
దుఃఖ సమయాలలో ప్రార్థన
సంతోష సమయాలలో ప్రార్థన
అననుకూల పరిస్థితులలో ప్రార్థన
అనుకూల పరిస్థితులలో ప్రార్థన
'రాజు'గా చెయ్యాలని ప్రజలు అనుకున్నప్పుడు ప్రార్థన
'రాజు'వా? అని ప్రజలు గేలి చేసినప్పుడు ప్రార్థన
'సిలువ'కై సిద్ధపాటులో ప్రార్థన
సిలువ'లో ప్రార్థన

ఇంకా ఎన్నెన్నో.. అనుదినం, అనునిత్యం, అనుక్షణం, అలయక ఆయన 'ప్రార్థన', మనల్ని ఆత్మలో

మేలుకొల్పును గాక...

ఆయన శిష్యులు, ఆయనను మొట్టమొదటిగా అడిగిన విషయం మనల్ని ఆశ్చర్యపరుస్తుంది... అదేమిటంటే "లూకా 11:1, ఆయన ఒకచోట ప్రార్థించుచుండెను... ప్రార్థన చాలించిన తర్వాత శిష్యుడొకడు ప్రార్థన చెయ్య నేర్పుమని అడిగెను. వారి ఆశకు జవాబే నేటి మన 'పరలోక ప్రార్థన'.

ఇక్కడ శిష్యులు సకల ఆశీర్వాదములకు కారణభూతుడైన యేసుక్రీస్తు ప్రభువును అడుగుతున్నది 'ఆశీర్వాదాలు' కాదు... అడుగుతున్నది 'ప్రార్థన' ఎలా చెయ్యాలి అని...

అంటే... ప్రభువు, ప్రభువు శిష్యులు 'ప్రార్థన'కు అతీతులుగా, ('ప్రార్థన'కు అవతల) ఉండుటకు ఇష్టపడలేదు, ఉండలేదు... మన జీవితాలలోనికి తొంగి చూసుకుంటే...

"ప్రార్థన మీద ప్రసంగించిన సమయం కంటే ప్రార్థించిన సమయం బహు తక్కువ" అనే విషయం మన హృదయాలను ఒప్పింపజేస్తుంది. భక్తులు 'డేవిడ్ బ్రెయినార్డ్' ప్రార్థన చేయుటకు ఎంత ఆసక్తి, ఆత్రుత చూపించేవారో "డేవిడ్ బ్రెయినార్ డైరీ" అనే పుస్తకం చదివినపుడు సిగ్గుతో తలవంచి సర్వోన్నతుని సన్నిధి చేరి శరణు కోరుట జరిగింది.

**ప్రార్థన అనగా...**

1) మన ప్రభువుతో ప్రియముగా, అతి సమీపంగా ఆయనతో గడిపే సమయం.

2) మనకు మన ప్రభువు సరిగా అర్థమయ్యే సమయం.

3) మనము మనకు సరిగా అర్థమయ్యే సమయం.

4) మన పాపాలు, బలహీనతలు, స్థితిగతులు, బ్రతుకులు బయటపడే సమయం.

**"ప్రార్థన అనగానే ఇదేదో అత్యంత భక్తిపూర్వకమైన మనకు అతీతమైన విషయమని భావించి,
దీని ప్రక్కన పెట్టవద్దని మిమ్మల్ని బ్రతిమాలుచున్నాను"
– జాన్‌స్టాట్**

'ప్రార్థన' అనేది ఆత్మీయ జీవితాన్ని ఎంత ప్రభావిం చెయ్యగలదో, అంతటి ప్రభావాన్ని ఎందుకు చూపించగలదో దేవుని వాక్యంలోని 'ఇద్దరి వ్యక్తుల జీవితాలను సమాంతరంగా పరిశీలించి అర్థం చేసుకోవటానికి ప్రభువు సహాయం కోరుకుందాము.

**సమ్సోను**

1) ప్రతిష్టింపబడినవాడు (న్యాయా 13:7) నాజీరు చేయబడినవాడు

2) బాలుడు ఎదిగినపుడు యెహోవాచేత ఆశీర్వదించబడినవాడు (న్యాయా 13:24)

3) అతనికి ఒక పని అప్పగించబడింది (న్యాయా 13:5)

**నెహెమ్యా**

1) ప్రతిష్టింపబడనివాడు నాజీరు చేయబడినవాడు

2) బాల్యం గురించి లేదు సాధారణమైన వ్యక్తి

3) అతనికి పని అప్పగింపబడలేదు

అయితే నెహెమ్యా అడిగి తెలుసుకున్నాడు. జనులు వచ్చి యెరూషలేమును గురించి చెప్పిన వెంటనే ప్రతిస్పందించాడు... రిస్క్ ఉందని తెలిసి కూడా పట్టించుకున్నాడు (న్యాయా 1:2).

ప్రాబ్లమ్ వినిన వెంటనే ప్రార్థన చేశాడు, ఉపవాస ప్రార్థన చేశాడు. ఎంత అద్భుతం. ప్లానింగ్ కంటే ముందు ప్రార్థన చేశాడు.

"ప్రాబ్లమ్‌కి, ప్లానింగ్ కంటే ముందు ప్రార్థనలో నుండి పని రావటం మనం గమనిస్తాము. చాలాసార్లు మన సహవాసాలలో, ఫలానా కళాశాలలో బైబిల్ స్టడీ ఆగిపోయింది అని విన్నప్పుడు పట్టించుకున్న సందర్భాలు, విద్యార్థులను పట్టించుకున్న సందర్భాలు, ప్రతిస్పందించిన సందర్భాలు ఉన్నాయా? ఉంటే దేవునికి స్తోత్రం. ప్రతిస్పందించి, పట్టించుకోవటానికి ముందు ప్రార్థించిన అనుభవాలు, అనుభూతులు ఉన్నాయా? ఉంటే, దేవుని స్తోత్రం, లేనట్లయితే ప్రార్థించడం ఆరంభిద్దాం.

4) సమ్సోనుకు పని చెయ్యాల్సిన బాధ్యత ఉంది (న్యాయా 18:5)

5) నెహెమ్యాకు బాధ్యత ఇవ్వబడలేదు, పనిచేయాల్సిన అవసరం లేదు

ఉద్యోగం బాగుంది (రాజు గారి దగ్గర), తన కుటుంబం బాగుంది, తన పరిస్థితి బాగుంది, ప్రతి విషయంలో మంచిగానే ఉన్నారు. యెరూషలేములో ఉన్న పరిస్థితులకు ప్రార్థించి, ప్రతిస్పందించి, పని చేయాల్సిన అవసరం లేదు... కానీ అలా ఉండలేదు.. ప్రార్థించాడు, ప్రతిస్పందించాడు, పనిచేశాడు.

చాలాసార్లు మనం కూడా సుఖవలయాల్లో ఉంటే, మన కుటుంబాలు బాగుండి, మన ఆత్మీయస్థితి బాగుండి, మన పిల్లల చదువులు, మన మౌనధ్యానాలు బాగుండి, అంతా బాగుండిన సమయాలలో ఎంత మేరకు ఆసక్తిని చూపించగల్గుతున్నాము. ఆగిపోయిన బైబిల్ స్టడీల గురించి, పడిపోయిన విశ్వాస విద్యార్థుల గురించి, పాడైపోయిన, పనికిరాకుండా పోయిన విద్యార్థులు, సహవాసాల గురించి ఆలోచిస్తున్నామా?

6) సమ్సోను వివాహం విషయంలో ప్రార్థన చెయ్యలేదు (న్యాయా 14:1). "వివాహం అన్ని విషయాలలో ఘనమైనది".. ఘనమైన కార్యానికి కూడా 'ప్రార్థన'

లేని జీవితం.

7) నెహెమ్యా చిన్న విషయాలలో కూడా ప్రార్థన (నెహె 1:4,2:4). పరిస్థితి విన్నప్పుడు ప్రార్థన, రాజు గారికి పరిస్థితి వివరించే ముందు "ప్రార్థన".... మాట్లాడుటకు ముందు ప్రార్థన, ఎంత ఆశ్చర్యం!

దాదాపుగా 120 రోజులు ప్రార్థన చేస్తాడు. అద్భుతం ఏమిటంటే 52 రోజులలో పని పూర్తవుతుంది (నెహెమ్యా 6:15). దివారాత్రులు ఏడ్చిన అనుభవం (1:16) వల్ల తక్కువ రోజుల్లో పని అయిపోవడం మనం గమనించగలము.

సమ్సోను గురించి ఆలోచిస్తే, పతనం ప్రారంభం కావడం అర్థమవుతుంది. మొదట్లో ఫిలిష్తీయుల కుమార్తెను (నాకిష్టమైనది) వివాహం చేసుకోవటం, అది కాస్తా విచ్ఛిన్నం అవ్వటం (న్యాయా 14:3,20) మనం గమనించగలము.

న్యాయా 16:1– వేశ్య దగ్గరకు వెళ్ళటం, న్యాయా 16:4 – దెలైలాను మోహించి, ఆమె దగ్గరకు వెళ్ళటం అర్థమవుతుంది.

న్యాయాధిపతిగా 20 సం॥లు ఉన్న సమ్సోను (న్యాయా 15:20), అన్యాయంవైపు, అక్రమమువైపు అడుగులు వేయుట అర్థమవుతుంది. న్యాయాధిపతి అన్యాయమైపోయాడు.

"ప్రార్థన లేమి వల్ల బ్రతుకు, బలహీనముగా మారుతుంది".

8) సమ్సోను 'నేను' చంపి ఉన్నాను అని అంటున్నాడు (న్యాయా 15:16) 'నేను', 'నా ఇష్టం' అనేవి విశ్వాస జీవితంలో పతనానికి తొలి అడుగులు గా ఉంటాయి. 'నా ఇష్టం' అనేది విశ్వాసిని నాశనానికి తీసుకువెళ్తుంది... అది పెళ్ళి విషయంలోనైన, పరిచర్య విషయంలోనైనా సరే...

9)నెహెమ్యా 'నాకు సహాయము చేయు దేవుని కరుణహస్తము' అని అంటున్నాడు (నెహెమ్యా 2:18) ఏలయనగా ఈ పని దేవుని వలన జరిగినదని వారు తెలుసుకొనిరి (నెహెమ్యా 6:16). 'నేను'కాదు, 'దేవుడే' అనే మాటలు విశ్వాసి విజయ రహస్యం.

10) ప్రార్థన చేసిన సమ్సోను (అవసరాల కొరకు), న్యాయా 15:18, న్యాయా 16:28. చనిపోయే పరిస్థితులు వచ్చినప్పుడు సమ్సోను ప్రార్థన చేయుట గమనిస్తాము. మన దేవుడు కనికరం గల దేవుడు, అతని ప్రార్థన వినుట ఆశ్చర్యం గొలుపుతుంది.

11) ప్రార్థన + పని చేయడం (నెహెమ్యా 4:9)
నెహెమ్యా విధానం. ప్రార్థన + పని = ఫలితం

12) సమ్సోను పని చేశాడు, తర్వాత ప్రార్థిస్తున్నాడు. దేవా, నన్ను జ్ఞాపకము చేసుకో అని (న్యాయా 5:19).

13) నెహెమ్యా పనికిముందు ఉపవాస ప్రార్థన చేస్తున్నాడు.

నెహెమ్యా ప్రార్థించటంతోపాటుగా, పని చేయుట మనకు అర్థమవుతుంది. మన సహవాసాలలో కూడ ప్రార్థించి పని చేయుట ద్వారా గొప్ప ఫలితాలను చూడగలము.

ఇంకొక అడుగు ముందుకేసి తన సంపాదనలో, వెండిలో నుండి, బంగారములో నుండి దేవుని పనికై మూడవవంతు, పదియవ వంతు ఇవ్వటం మనం చూడగలము (నెహెమ్యా 10:32).

నెహెమ్యా తన జీవితంలో "ప్రార్థించి – పరిశుద్ధ పరచుకొని – పనిచేసి – పదియవవంతు (మనకు వర్ధిల్లిన కొలది) ఇచ్చి చేస్తున్న ప్రార్థన ఏమిటంటే" ప్రభువా! నన్ను జ్ఞాపకం ఉంచుకో" అని... ఎంత గొప్ప మాదిరి. (నెహెమ్యా 13:14, 13:22).

చివరిగా, సమ్సోను జీవితం 13వ అధ్యాయంలో ప్రారంభించబడి (న్యాయాధిపతుల గ్రంథంలో) 16వ అధ్యాయంలో ముగించబడుట మనం చూడగలము. అంటే 3 అధ్యాయాలలో మాత్రమే సమ్సోను జీవితం ముగించబడింది.

నెహెమ్యా గ్రంథములో 13 అధ్యాయాలు ఉంటే, 13 అధ్యాయాలు నెహెమ్యా ద్వారా దేవుడు చేసిన గొప్ప కార్యాలను మనం చూడగలము. దాదాపుగా 9 వివిధమైన ప్రార్థన శైలిలు మనం చూడగలము.

సమ్సోను జీవిత ప్రారంభం బాగున్నప్పటికినీ క్రమక్రమంగా "ప్రార్థించలేని" స్థితిని బట్టి ఆత్మీయ భ్రష్టత్వములోనికి వెళ్ళాడని అని చెప్పుటకు ఆస్కారం ఉన్నట్లుగా అర్థం అవుతుంది. ప్రార్థించిన 2 సందర్భాలు కూడా తన ప్రాణాపాయ స్థితి గురించి ఉండటం శోచనీయం.

అయితే, నెహెమ్యా సాధారణ వ్యక్తి అయినప్పటికీ ప్రతి పరిస్థితికి "ప్రార్థన" చేయుటకు పూనుకోవటం మనల్ని 'ప్రార్థన' చేయుటకు పురిగొలపుతుంది.

కాబట్టి మన ఆత్మీయ స్థితి, అనంతుడైన దేవుడు ఆశించిన మేరకు ఉండాలంటే చాలా ప్రాముఖ్యమైనది "ప్రార్థనా జీవితం".

కాబట్టి స్వపరీక్ష చేసుకుంటూ, మనల్ని మనం ప్రభువు పాదాల యొద్ద సమర్పించుకుందాము.

దేవుడు కోరుకుంటున్న ప్రమాణాలు, విలువలు, పరిశుద్ధత, పరివర్తన, పరిచర్య కావాలంటే "ప్రార్థన జీవితం" చాలా ప్రాముఖ్యమైనది.

దేవుడు మన సహవాసాలలో గొప్ప ప్రార్థనాపరుల్ని తయారుచేయును గాక. ఆమేన్.

– యం. గాలెయ్య, భీమవరం

"విద్యార్థి జ్వాల" సౌజన్యంతో.

వాక్యాధారం



# ఉపవాస ప్రార్థన

ఉపవాసముండి ప్రార్థించిన సామాన్యమైన వ్యక్తులందరూ లేఖనాలలో అసామాన్యులుగా కనిపిస్తారు. దేవుని ఆజ్ఞలను ప్రజల వద్దకు తీసుకువచ్చిన మోషే, చరిత్రలో గొప్ప రాజుగా నిలిచిన దావీదు, ప్రవక్తయైన ఏలియా, రాణియైన ఎస్తేరు, ప్రధానియైన దానియేలు, ప్రవక్తకు తల్లియైన హన్నా, అపోస్తలుడైన పౌలు, శరీరధారియైన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు ఉపవాస ప్రార్థనలోనే విజయాన్ని పొందారు. సంఘ చరిత్రలో ఎంతో మంది క్రీస్తును నమ్మిన విశ్వాసులు ఉపవాసముండి ప్రార్థన చేసి ఉపవాస ప్రార్థన యొక్క విలువను ప్రాముఖ్యతను లోకానికి వెల్లడించారు. వారిలో మార్టిన్ లూథర్, జాన్ కాల్విన్, జాన్ నాక్స్, జాన్ వెస్లీ, జోనాథన్ ఎడ్వర్డ్స్, డేవిడ్ బ్రైనార్డ్, చార్లెస్ ఫిన్నీ ముఖ్యులు.

**ఉపవాస ప్రార్థన అంటే !** అక్షరార్థముగా 'ఉపవాసము' అనగా 'ఆహారము తీసుకొనకుండుట'. ఉపవాసము మానసిక సంబంధ విషయాలలో క్రమశిక్షణ మాత్రమే కాక మన శరీరాలను సజీవ యాగముగా దేవుని ఎదుట యోగ్యముగా ఉండునట్లు మనలను మనము ఆయనకు సమర్పించుకొనుటను తెలియజేస్తుంది మరియు అందుకు మనలను సిద్ధం చేస్తుంది. (రోమా 12:1) ప్రాణాత్మ దేహముల విధేయత, దేవునిపై సంపూర్ణముగా ఆధారపడుట, విరిగినలిగిన హృదయముతో విలపించుట, ఆదరణను ఆశించుట అనునవి సజీవ యాగముగా సమర్పించుకొనుటలో యిమిడి యున్నాయి. ఉపవాససమయము స్వపరీక్షకు దోహదపడుతుంది. ఉపవాసము అనునది ఒక ప్రత్యేక సమయమునకు, అవసరమునకు, కారణమునకు చెందినది కూడా. అంతేకాని తేలికగా, ఒక అలవాటుగా చేసేది కాదు. ఇది ఆత్మను బలపరచుటకు శరీరమును శుష్కింప చేయు క్రమములోనిది.

**లేఖనాలలో :**

ఉపవాసము ప్రార్థనతో ముడిపడి ఉంటుంది. 11సమూయేలు 12:16, 21,22,23, యెషయా 58:4, యిర్మియా 14:12, 36:6, యోవేలు 1:14, ఎస్తేరు 4:16, ఎజ్రా 8:21, నెహెమ్యా 1:4, 2 కొరింథీ 20:3.

2. యేసు తన శిష్యులతో కూడా ప్రార్థన చేయవలసిన ఆవశ్యకతను తెలియజేసెను.

ఉపవాసము దు:ఖముతో కూడి ఉంటుంది. 1సమూయేలు 31:13, 11సమూయేలు 1:12, జకర్యా 7:5, ఎస్తేరు 4:3, 9:31, 1 కొరింథీ 10:12

ఉపవాసము తగ్గింపును తెలియజేస్తుంది. 1 రాజులు 21:27, 29, యెషయా 58:3,5, కీర్తనలు 35:13, 69:11, 109:24, ఎజ్రా 8:31.

ఉపవాసము పాపమును ఒప్పింపజేస్తుంది. 1 సమూయేలు 7:6, యిర్మియా 36:6,9, యోవేలు 2:12,15, యోవేలు 2:12,15, యోవేలు 2:12,15, యోనా 3:5, నెహెమ్యా 9:1.

ఉపవాసము దేవుని మార్గములు ఎరుగుటకు దోహదపడుతుంది. న్యాయాధిపతులు 20:26-27, దానియేలు 9:3.

**లేఖనాలలో ఉపవాస ప్రార్థనా వీరులు**

సీనాయి పర్వత శిఖరాన పది ఆజ్ఞల పలకలు పొందుటకు మోషే ఉపవాస ప్రార్థనతో తనను

తాను సిద్ధం చేసుకున్నాడు. (నిర్గమ 34:28)

ఇశ్రాయేలీయులు ప్రాయశ్చిత్త దినమున ఉపవాసముండిరి (లేవి 16:29-31, అపో.కా 27:9)

మోషే (నిర్గమ 40:28), ఏలియా (1 రాజులు 19:8) యేసుక్రీస్తు (మత్తయి 4:2) వీరు 40 దినములు ఉపవాసముండి ప్రార్థించారు. దేవుని దయ కొరకు దానియేలు 21 రోజులు ఉపవాసముండి ప్రార్థించారు.

(దానియేలు 9:3, 21, 10:2,3)

దావీదు ఉపవాసముండి తన పాపములు ఒప్పుకున్నాడు. (కీర్తన 35:13, 69:10, 109:24, 2 సమూయేలు 12:16) తన కుమారుని స్వస్థత కొరకు (11 సమూయేలు 12:16), అబ్నేరు మరణ సమయములో

(11 సమూయేలు 3:31) కన్నీటితో ఉపవాసముండి ప్రార్థించాడు.

తన ప్రజల విమోచన నిమిత్తం, హామాను ఆలోచనను తారుమారు చేయుటకు ఎస్తేరు ఉపవాసముండి సైన్యములకధిపతియైన దేవుని ప్రార్థించింది. (ఎస్తేరు 4వ అధ్యాయము)

యెరూషలేము ప్రయాణములో క్షేమం కొరకు ఎజ్రా ప్రార్థించాడు (ఎజ్రా 8:23)

యోవేలు ఉపవాస ప్రార్థనను ప్రోత్సహించాడు (యోవేలు 2:12)

నినెవే ప్రజలు ఉపవాసముండి తమ పాపములు ఒప్పుకున్నారు (యోనా 3:6,7,10)

సమూయేలు ప్రవక్తకు తల్లియైన హన్నా ఉపవాసముండి ప్రార్థించింది. (1 సమూయేలు 1:7)

సహోదరుల ద్వారా యోరూషలేము స్థితిని తెలుసుకున్న నెహెమ్యా ఏడ్చి కొన్ని దినములు ఉపవాస

ముండి ప్రార్థించాడు (నెహెమ్యా 1:4)

## విద్యార్థి, గ్రాడ్యుయేట్ జీవితాలలో ఉపవాస ప్రార్థన యొక్క ప్రాముఖ్యత

ఉపవాస ప్రార్థన దేవుని ప్రజల యొక్క సనాతన అభ్యాసము. ఇది వ్యక్తులను, కుటుంబాలను మాత్రమే ప్రభావితం చేసేది కాదు, కానీ నగరాలను, దేశాలను, సంస్కృతిని కూడా ప్రభావితం చేస్తుంది. దేవుని ఎదుట విధేయతను ఇనుమడింపజేస్తుంది. ఉపవాసము విధేయతను, పరిశుద్ధతను నేర్పుతుంది (లేవీకాండము 16:29-31, సంఖ్యాకాండము 29:7). నాశనము నుండి తప్పింపజేస్తుంది (యోవేలు 2:12,13). విరిగిన హృదయమునకు దేవుడు సమీపముగా ఉంటాడు (కీర్తన 34:18). దైవచిత్తాన్వేషణలో ఉపవాస ప్రార్థన సహాయకారి (అపో.కా 12:2-3). దేవుని ప్రణాళికను తెలియజేస్తుంది (దానియేలు 9:2-3, 21-22). ఆత్మీయ శుద్ధత కొరకు, వ్యక్తిగత పున:శ్చరణకు, ఉపవాస ప్రార్థన ఎంతో అవసరము. ఉపవాస విషయములో వేషధారుల వలే ఉండరాదు. (మత్తయి 6:16-18). ఒక ప్రత్యేకమైన, పవిత్రమైన కార్యము నిమిత్తమై ఉపవాసముండాలి. దేవుని ఎడల మన ప్రేమను వెలిబుచ్చుటకు ఇది ఒక సాధనమైయున్నది. శారీరక బలహీనతలు మనలను వ్యామోహాలకు బానిసలను చేస్తాయి (మత్తయి 26:41). సాతాను మనలను అనైతిక విధానాలకు మరులు కొల్పుతాడు (ఎఫెసీ 6:11). ఉపవాసము సాతానును ఎదురించి దేవుని విలువలతో జీవించడానికి వీలు కల్పిస్తుంది. మన బలహీనలతను మనకు తెలియజేసి దేవుని గొప్పతనమును మన జీవితాలలో రుజువు పరుస్తుంది. అప్పుడు శరీర సంబంధమైన ఆకర్షణలు దూరమవుతాయి (యెషయా 58:6). ఇతరుల పట్ల గౌరవమును పెంపొందిపచేస్తుంది (యెషయా 58:7). ఆశీర్వాదముల పంటను కోస్తాము. (యెషయా 58:8-9). మన ప్రార్థనలను ఉపవాసము బలపరుస్తుంది. మన బోధ, మన పరిచర్య బలంగా ఉంటుంది. పౌలు బర్నబాలను సంఘము ఉపవాస ప్రార్థనలో ఉన్నపుడు దేవుని పనికి పిలువబడినట్లు మనం చూస్తాము. పాపపు ఒప్పుకోలు, ప్రభు రాత్రి భోజనము, బాప్తిస్మము, వివాహమునకు ముందు ఉపవాసము ఉండి ప్రార్థించుట ఎంతైనా అవసరము. అంతేకాక ఉపవాసము ద్వారా మంచి ఆరోగ్యము,

జీర్ణావయవాలకు విశ్రాంతి కూడా లభిస్తుంది. ప్రాణాత్మ దేహములు మేలు పొందుతాయి.

విద్యార్థులు, విద్యార్థి దశలో ఆత్మీయ ఎదుగుదలకు, గ్రాడ్యుయేట్లు తమ ఆత్మీయ పరిపక్వతకు ఉపవాస ప్రార్థన ప్రాముఖ్యమయిన ఆత్మీయ క్రమము.

## ముగింపు :

ఉపవాస దినాలు మన జీవితంలో పశ్చాత్తాపమును, ఒప్పుకోలును కలుగజేసి అంతరంగ శాంతిని, సమాధానమును, సంతోషమును నింపుతాయి. ఉపవాసము, ప్రార్థన అనునవి ఒక విశ్వాసికి ఆత్మీయ అస్త్రాలు.

**– సహో. గబ్రీయేలు, స్టాఫ్, హైదరాబాద్.**



# ప్రార్థన ధైర్యాన్నిస్తుంది
## (ఎస్తేరు గ్రంథ తలంపులు)

దేవుడు ఎల్లప్పుడూ మంచివాడు. శ్రమలు మనలను ఆవరించినప్పుడు మనం దేవుని యందు నమ్మిక ఉంచి ఆయన మంచితనం మీద ఆధారపడవచ్చు. దేవుని సంరక్షణలో మంచితనమే కాక ఆయన శక్తి కూడా కనబడుతుంది. మన మంచి, చెడుల విధిని నిర్ణయించేది ఈ లోక రాజకీయ పరిపాలకులు లేక ఆకాశ మండల అధికారాలు ఎంతమాత్రమూ కాదు గానీ సార్వభౌమాధికారియు, నిత్యమైన కృప చూపే సర్వజ్ఞానియైన మన దేవుడే. ఇలాంటి దేవుని మీద సంపూర్ణంగా ఆధారపడటం, ఆయన యందు నమ్మిక ఉంచడం, ఆయన శక్తిని ఆశ్రయించడం మన బాధ్యత. ఎవరిని గద్దింపక ధారాళముగా దయచేయు దేవునికి మన శ్రమలలో వాటిని ఎదుర్కొనే జ్ఞానము దయచేయుమని ప్రార్థించాలి. (యాకోబు 1:2-5)

రాజైన ఫరో మొదలుకొని, ప్రస్తుత దేశ పరిపాలకుల వరకు రాజ్యాలు, దేశాలు దేవునికి, ఆయన ప్రజలకు వ్యతిరేకంగా నిలబడ్డాయి. మానవ కారణాలు ఎన్ని ఉన్నా వారందరి యోచనలు, వ్యతిరేక వ్యూహాల వెనుక మనకు, ప్రభువుకు వ్యతిరేకమైన శత్రువగు సాతానుడు తప్పకుండా ఉంటాడు. తరచుగా మనం సాతానుని దేవుని ప్రత్యామ్నాయ (వ్యతిరేకిగా) శత్రువుగా చూస్తాము. కాని దేవునికి సమమైన వారు, ఆయనను ఎదుర్కొనే ప్రత్యర్థులు ఎవరూ లేరు. ఆయనే సర్వశక్తిమంతుడు, సర్వ జ్ఞాని, సర్వవ్యాపి మరియు నిరంతరం పరిపాలించేవాడు. సాతాను యుక్తితో వచ్చే ప్రతిసారి దేవుడు వాడి ఊహకు అందనంతగా వాడి ముందుంటాడు. వాడు దేవుని పిల్లలకు తలపెట్టిన కీడంతటిని తన అనంత జ్ఞానంలో వారికి ఆశీర్వాదంగా మార్చటానికి ఎన్నికలేని సామాన్యులైన వారిని ఎన్నుకొని సిద్ధపరచి వాడుకుంటాడు.

మన దేవుని సహాయము ఎంతో గొప్పది. ఆయన సమయోచిత సహాయాలతో కూడిన ఎన్నో ఉదాహరణలు చరిత్రలో ఉన్నాయి. ఎస్తేరు గ్రంథములో ఇలాంటి సంఘటనలే చూస్తాము. కానీ ఈ గ్రంథంలోని సంఘటనలు మిగిలిన వాటి అన్నిటికంటే చాలా భిన్నమైనవి, నాటకీయమైనవి మరియు ఊహించనివి. ఎస్తేరు యొక్క అవసరత ఎవరూ ఊహించకముందే, దేవుడు యవ్వనస్థురాలైన ఆమెను సిద్ధపరచి తగిన సమయంలో సరియైన స్థలంలో ఉండుటకు సిద్ధపరిచాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికను దీనస్థితి నుండి హెచ్చించాడు. దేవుడిచ్చిన సౌందర్యం కారణంగా శక్తివంతమైన గొప్ప రాజ్యానికి రాణియైతే, దేవుని మీద ఆమె కున్న నమ్మకం, విశ్వాసమును బట్టి తన సొంత ప్రజల విమోచన కొరకు ప్రాణాలను తెగించి కాపాడగలిగింది. మనం ఎస్తేరు అంత ఉన్నత స్థితికి వెళ్ళలేము కానీ, దేవుడు మన సామర్థ్యాల కొలది మనలను ఏ స్థాయిలో ఉంచాడో ఎరిగి ఆ స్థితిలో దేవుని కొరకు, తన రాజ్యము కొరకు సరియైన సమయంలో నిలబడడం మన బాధ్యత.

ఎస్తేరు తన ప్రజలను రక్షించే క్రమములో నేను నశించిన నశించెదను అన్న మాటను బట్టి ఆమె ఆత్మీయ పరిణితి అర్థమౌతుంది. ఈ పరిపక్వతకు ఎస్తేరు రాత్రికి రాత్రే చేరుకున్నదని నేను అనుకోను.

కానీ దీనిలో ఆమె ఎంతో క్రమముగా ఎదుగుతూ వచ్చింది. సృష్టికర్తయైన దేవుడు ఎస్తేరును తల్లి గర్భమందే ఎన్నుకొని పర్షియ రాజ్యమునకు రాణి కాగల సౌందర్యాన్ని సామర్థ్యమును అనుగ్రహించాడు. అయితే ఎస్తేరు అనుదినం దేవునితో నడవడం బట్టి ఆత్మీయ అంతరంగ సౌందర్యాన్ని కూడా పొందింది. దేవుని కృపను బట్టి తన జీవితంలో ఎదురైన క్రూరమైన, చేదు అనుభవాలను అంగీకరించగలిగింది. పరాయి దేశంలో చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, అనాధగా తనను దత్తత తీసుకున్న మొర్దెకై చేత పెంచబడి రాణి ఎంపిక కోసం జరిగిన అందాల పోటీలో పాల్గొనుటకు బలవంతంగా తీసుకొని వెళ్ళబడింది. కానీ ఎస్తేరు తన వ్యక్తిగత మరియు సామాజిక జీవితమునకు సంబంధించిన అన్ని విషయాలలో సార్వభౌముడు, మంచి దేవుడు తనకు తోడుగా ఉన్నాడని విశ్వాసముంచింది. జీవితంలోని ప్రతి అడుగును దేవునికి అప్పగించుకొనుటకు ఎస్తేరు ఎంతో మంచి ఉదాహరణ. మొర్దకై ఉపదేశానికి విధేయత చూపడం (ఎస్తేరు 2:10,20) నపుంసకుల అధికారి హేగే సలహాను పాటించడం ద్వారా ఎస్తేరు ప్రతివారి దయను, ప్రాముఖ్యముగా రాజు దయను పొందింది. (ఎస్తేరు 2:17, 5:2) దేవుడు తన ప్రజలకిచ్చే సంరక్షణ, కాపుదల మనకు ఎలాంటి బాధను, శ్రమను, ఇబ్బందిని లేకుండా చేయగలదని రచయిత ఉద్దేశ్యం కాదుగాని, మనం ఎదుర్కొనే విషాద పరిస్థితులలో కూడా ఆయన యొక్క అద్భుతమైన కాపుదల ఉంటుందని అనడానికి సూచన.

యూదుల శత్రువైన హామాను, అగగు అనే అమాలేకీయుల రాజు సంతతివాడు. పర్షియా రాజైన అహష్వేరోషు హామాను ఘనపర్చి తన అధిపతులందరి కంటే హెచ్చించాడు. దానిని బట్టి అతడు గర్వించి, అధికార బలంతో తనకు వంగి నమస్కారం చేయని మొర్దెకై పై పగ పెంచుకుని చంపాలన్న యోచన చేశాడు. మొర్దెకై యూదుడని తెలుసుకొని, అతనిని ఒక్కడినే చంపడం స్వల్ప విషయంగా భావించి మొర్దెకై జాతినంతటిని సర్వనాశనం చేయడానికి రాజు యొద్ద నుండి యుక్తిగా ఆజ్ఞ పుట్టించాడు. ఆ విషయం తెలిసిన మొర్దెకై రోదిస్తూ ఆ తాకీదు (ఆజ్ఞ)ను రాణియైన ఎస్తేరుకు తెలియజేస్తాడు. "నీవు ఈ సమయమందు ఏమి మాట్లాడక మౌనంగా ఉంటే, దేవుడు మరియొక దిక్కు నుండి సహాయం పంపగలడని, నీవును నీ తండ్రి యింటి వారు నశిస్తారు అని" మొర్దెకై ఎస్తేరును సవాలు చేసాడు. (4:14)

అప్పుడు ఎస్తేరు దేవుని పని కొరకు, ఆయన ప్రజల కొరకు దేనిని లక్ష్యపెట్టకూడదని, చివరకు తన ప్రాణాన్ని సహా అర్పించుటకు సిద్ధపడింది. తన జీవితం దేవుని చిత్తమునకు లోబడటం కంటే విలువైనది కాదు అని గ్రహించింది. తన స్వంత పరిస్థితులను, పరిమితులను అధిగమించడానికి తీర్మానించుకుంది, మూడు దినములు తన కొరకు ఉపవాసముండాలని మొర్దెకై, సమస్త యూదులకు ఆజ్ఞాపించింది. ఎస్తేరు కూడా తన పనికత్తెలతో కలిసి మూడు దినములు అన్నపానాలు లేకుండా ఉపవాసముండి దేవుని సహాయాన్ని కోరింది. దీని ద్వారా ఆమె ఏమి చేయాలో ఎలా చెయ్యాలో గ్రహించుకుంది. ఉపవాసంతో దేవుని సన్నిధిలో, కనిపెట్టి, ఆయన చిత్తాన్ని తెలుసుకోవడం అనే ఆత్మీయ క్రమశిక్షణ, అంత:పురానికి రాకముందే, ఈ పరిస్థితి తలెత్తకముందే అభ్యసించి ఉంటుంది. ఉపవాస ప్రార్థన దేవుని చిత్తాన్ని, ఆయన సంకల్పాన్ని మార్చి మనం కోరుకున్నది, ఆశించింది దొరికేలా చేయదు కానీ మనలోని ఆకలి ప్రభువు ముఖ దర్శనం పొందటానికి ఆయన మనస్సు తెలుసుకోవటానికి సహకరిస్తుంది. "యెహోవా చేతితో రాజు హృదయము నీటి కాలువల వలెనున్నది. ఆయన తన చిత్తవృత్తి చొప్పున దాని త్రిప్పును" (సామె 21:1) రాజుల శాసనాలను మార్చగల రాజులకు రాజైన దేవుని మీద ఎస్తేరు ఆధారపడింది.

తన సంకల్పం చొప్పున పిలువబడిన వారందరికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగును. (రోమా 8:28) అంటే ప్రతిసారి మనం ఏది అడిగితే అది పొందుతాము అని కాదు. దేవుని చిత్తంలో ఉండి, దేవునికి పరిపూర్ణ సమర్పణతో జీవిస్తున్నప్పటికీ బాధ, నష్టం, శ్రమ, నిందల నుండి తప్పింపబడి స్వతంత్రులమౌతా మనకోవడానికి పూర్తి నిశ్చయత లేదు. ఈ గ్రంథములో యూదులు, మొర్దెకై, ఎస్తేరు జీవితాలలో దీనిని స్పష్టంగా చూడగలం.

ఎస్తేరు దేవుని యొద్ద కనిపెట్టి, ఆయన వివేచన, జ్ఞానం, నడిపింపు పొందింది. రాజును కలిసి విందుకు ఆహ్వానించుట కొరకు రాజు సభలోని ధైర్యంగా ప్రవేశించింది. ఎస్తేరు రాకను రాజు తేలికగా తీసుకోలేదు. ఆమె రాకకు ఏదో బలమైన కారణం ఉందని గ్రహించాడు. అందువల్లనే ఎస్తేరు మీద కనికరపడ్డాడు మరియు ఏది అడిగినా ఇచ్చి ఘనపరచాలని భావించాడు. ఇది ఎస్తేరు ప్రార్థనకు ఒక శక్తివంతమైన జవాబు అందుకే ఆమె ఏ మాత్రం తొందర పడక రాజును, హామానును మొదటి విందుకు ఆహ్వానించింది. రాజు ఆ విందులో కూడా ఎస్తేరు విన్నపాన్ని / కోరికను తెలుసుకోవాలనుకున్నాడు కాని ఎస్తేరు మరుసటి రోజు విందునకు మరలా ఇద్దరినీ ఆహ్వానించింది. రాజుతో ఎస్తేరు, ఏమి మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో, ఎప్పుడు మాట్లాడాలో దేవుడే ఆమెకు జ్ఞానమునిచ్చాడు. హామాను విందును

Contd..page 12



# నా ప్రశ్న

**1. ఆరాధించుట, ఒప్పుకోలు, కృతజ్ఞత చెల్లించుట, ప్రార్థించుట ఒకే అర్థాన్ని ఇచ్చేవా? లేక భిన్నమైనవా, వివరించండి ?**

ఆరాధించుట (Adoration), ఒప్పుకోలు (Confession), కృతజ్ఞత చెల్లించుట (Thanks giving), ప్రార్థించుట (Supplication) **ACTS** ఈ నాలుగు అంశాలు కూడా దేవునినే గురిగా కలిగియున్నవి. అన్నీకూడా ఆయనతో సంభాషించుటయే. అయితే వాటి సారాంశము, మన వైఖరి మారుతాయి. ఒప్పుకోలు ముందుగా జరిగిన తరువాతనే ఆయనతో సంభాషించడానికి మార్గం సుగమం అవుతుంది. ఇది నేను వ్యక్తిగతముగా భావిస్తాను. అపరాధ భావన మన విశ్వాసమును నీరు కారుస్తుంది. ఈ విషయాలు సరిచేయబడిన తరువాత మనం ఆయన ఏమైయున్నాడో ఎరిగి ఆరాధించవచ్చు. ఆయన మనకు చేసిన మేలును, దిద్దుబాటును బట్టి కృతజ్ఞత చెల్లించాలి. విజ్ఞాపన అనునది ఇతరుల కొరకు ప్రార్థించుటను తెలియజేస్తుంది. ఒప్పుకోలు (Confession), ఆరాధించుట (Adoration), కృతజ్ఞత చెల్లించుట (Thanks giving), ప్రార్థించుట (Supplication) **ACTS** సరియైన వరుస క్రమముగా భావించవచ్చు.

**2. ఏ విధంగా మనం ప్రార్థించాలి ? (సిద్ధపాటు, సమయం)**

ప్రార్థన చేసే ముందుగా దేవునితో సహవాసము, ఇతరులతో మన సంబంధబాంధవ్యాలు ఆటంకకరములు కాకుండా నిశ్చయపరచుకోవాలి. మన ప్రభువు మత్తయి 5:24లో మొదట సమాధానపడి పిదప కానుక చెల్లించాలని హెచ్చరిక చేయడం గుర్తుంచుకోవాలి. మన ప్రార్థనను ఆటంకపరిచే విషయాలు 1. అపనమ్మకము, 2. ఒప్పుకొనని పాపము, 3. సాకులు చెప్పడం, 4. పట్టుదల లేకపోవుట, 5. భారం లేకపోవుట, 6. ప్రార్థన అలవాటుగా లేకపోవుట. ఎఫెసి 6:18 "ఆత్మ వలన ప్రతి సమయము నందును ప్రతి విధమైన ప్రార్థనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచూ మెలుకువగా ఉండుడి". అ.కా. 2:42లో ప్రార్థన చేయుట యందు ఎడతెగకయుండిరి అని గమనిస్తాము. ఆత్మతో ప్రార్థించుట అనగా దేవుని చిత్త ప్రకారము బయలుపరచబడిన లేఖనముల ఆధారముగా ప్రార్థించుట. (రోమా 8:27,34) పరిశుద్ధాత్ముడు మరియు మన ప్రభువు మన కొరకు విజ్ఞాపన చేస్తున్నారు. దురాత్మల సమూహములు మన ప్రార్థనలకు అడ్డం పడుతుంటాయి. ఇది ఆత్మీయ పోరాటం. ఉదయకాల సమయాన్ని ప్రార్థనకు కేటాయించాలి. మెలకువగా ఉండాలి. నిద్రమత్తుగా ఉంటే బిగ్గరగా ప్రార్థన చేయాలి, నడుస్తూ ప్రార్థన చేయాలి. ప్రార్థనలో మైళ్ళ కొలది నడిచానని, తన ఊపిరితో గది గోడలు పసుపు వర్ణంతో మురికిగా మారాయని ప్రార్థనాపరుడైన అస్వాల్డ్ జె స్మిత్ అంటారు. సిద్ధపాటు కలిగి, ఒంటరిగా ఉన్న సమయం ప్రార్థించడానికి అనువైనది.

**3. వ్యక్తిగత, విజ్ఞాపన ప్రార్థన అనగానేమి ? విద్యార్థి, గ్రాడ్యుయేట్ మరియు కుటుంబ విషయములో దీని ప్రాధాన్యత ఏమిటి ?**

వ్యక్తిగత ప్రార్థన గూర్చి తన శిష్యులతో మత్తయి 6:5–14లో ప్రభువు ఏమన్నాడో దానికి నేను ఏది జోడించలేను. పద్ధతి మరియు విషయము చాలా స్పష్టముగా తెలియజేయబడినాయి. విజ్ఞాపన ప్రార్థన యొక్క మూలాంశము ప్రేమతో కూడిన ప్రార్థన. మనం శ్రద్ధ తీసుకుంటాము కాబట్టి ప్రార్థన చేస్తాము. 1 తిమోతి 2:1లో ఆపోస్తలుడైన పౌలు అందరి కొరకు విజ్ఞాపన చేయవలెనని కోరతాడు. విజ్ఞాపన ప్రార్థన విషయంలో మూడు ప్రాముఖ్యమైన అంశాలున్నాయి. 1. సమస్య తనదిగా భావించుట, 2. వేదన చెందుట, 3. అధికారము. ప్రధానయాజకుడైన యేసు మన సమస్యల ను, వేదనలను ఎరిగినవాడు. ఆయన అధికారముతో వాటిని పరిష్కరిస్తాడు. మొదటిగా ప్రార్థన మన జీవితాల ను ప్రభావితం చేస్తుంది. ప్రార్థనలో మన చిత్తము దేవుని చిత్తముతో ఏకమౌతుంది. ఆయన రాజ్య ప్రాధాన్యతలు మన ప్రాధాన్యతలౌతాయి. ఇది అనుభవం లోనికి రాకుండా మనము సమాజములో, కుటుంబములో ఆయన ప్రతినిధుల ము కాలేము.

**4. కొన్ని ప్రత్యేక విషయాలైన భవిష్యత్తు, ఉద్యోగము, వివాహములలో ప్రత్యేక ప్రార్థనా సమయం యొక్క అవసరం ఏమిటి ? అది ఏవిధంగా చేయాలి ?**

దేవునికి మన అవసరాలు మనం అడగకమునుపే తెలుసు, కానీ మనలను అడగమంటాడు ఎందుకో తెలుసా ? ప్రార్థనకు ప్రతిగా పొందియున్నామని మనం తెలుసుకోవాలని. మత్తయి 7:7లో అడుగుము, వెదకుము, తట్టుము అనునది ఒకే వాక్యము. మన మౌన ధ్యాన సమయములలో ఇలాంటి ప్రత్యేక విషయాల కోసం ప్రార్థించవచ్చు. కానీ సమయాభావము వలన సంక్షిప్త ప్రార్థన చేయవలసి వస్తుంది. కీలకమైన విషయాల కోసం సమగ్రంగా ప్రార్థించుటకు మనం ఒక ప్రత్యేకమైన సమయాన్ని కేటాయించవలయును. ఉపవాస ప్రార్థన గొప్ప ఫలితాన్నిస్తుంది. యస్.యం.యస్, వాట్స్‌యాప్, ఇ–మెయిల్స్ ద్వారా వచ్చే ప్రార్థనాంశాలు మన మోకాళ్ళను ప్రార్థనా, విజ్ఞాపనల కొరకు తొందర చేయడం లేదా ? ప్రార్థనలు చెప్పడం కన్నా ప్రార్థించడం మంచిది. ప్రార్థించడం

అనేది చాలా కష్టమైన పని కూడా.

**5. ప్రార్థనా లేమి – అది విశ్వాసి జీవితంలో ఏ విధంగా పని చేస్తుంది ?**

"ఈ దినాలలో లేక అన్ని కాలాలలో భయంకరమైన సమస్య ఏమిటంటే ? తక్కువ ప్రార్థన లేక ప్రార్థనే లేకపోవుట. " ఇ.యం. బౌండ్స్. ఈ రెండింటిలో తక్కువ ప్రార్థన, అసలు ప్రార్థనే చేయకపోవుట కంటే మిక్కిలి చెడ్డది. ప్రార్థన లేని క్రైస్తవుడు శక్తి లేని క్రైస్తవుడు అనే నానుడి కలదు. ప్రస్తుతం ప్రభువుతో వున్న డా॥ బిల్లీ గ్రేహం గారు తన పరిచర్య యొక్క మూడు రహస్యములు తెలిపాడు అవి – ప్రార్థన, ప్రార్థన, ప్రార్థన. ప్రార్థన సర్వశక్తి మంతుడైన దేవుని ఆయన శక్తిని అనుసంధానం చేస్తుంది. విశ్వాసము ద్వారా సంబంధం కలిగి ఉంటాము. ఏలియా మన వంటి స్వభావం గల మనుష్యుడే. అతడు ఆసక్తితోప్రార్థించాడు. ప్రార్థనా లేమి మనలను అపనాది దాడికి రక్షణ లేకుండా చేస్తుంది. చాలా సులువుగా మనం శోధనలకు లోనవుతాము. ఆత్మీయంగా సోమరులమవుతాము. తరువాత ప్రార్థన భారమై పోతుంది. ప్రార్థనా సమావేశాలకు హాజరయే వారి సంఖ్య బైబిల్ ధ్యానాలకు హాజరయ్యే సంఖ్యను పోల్చి చూడండి. క్రమంగా ప్రార్థించే అలవాటును మనం అల వర్చుకోవాలి. సామూహికంగా ప్రార్థించడం ఎంతో మంచిది. మన ప్రభువు ప్రార్థనను నీతికి సంబంధించిన క్రియగా పోల్చాడు. మార్కు 14:38 తన అంతరంగ శిష్యులైన ముగ్గురి కి, శత్రువు గెత్సేమనేకు దగ్గరవుతుండగా మెలుకువగా ఉండి ప్రార్థన చేయుడి అని ప్రభువు హెచ్చరిక చేస్తున్నాడు. ఆత్మీయ అంధకారం ఉధృతమౌతున్న ఈ దినాలలో మనం కూడా గెత్సేమనే లో ఉన్నామా ? లేమా ?

**6. దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇవ్వడానికి మన జీవితంలో వేటిని కోరతారు ?**

దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇవ్వడానికి ఆయన చిత్త ప్రకారం ప్రార్థించుట, మత్తయి 6:9–14 నందు యివ్వబడిన క్రమము చొప్పున ప్రార్థించుట తప్పనిసరి, అవసరము. యోహాను 15:16 నందు మనలను ఫలించుటకు, ఫలము నిలిచియుండుటకు ఏర్పరచుకొని నియమించెనని, అప్పుడు నా పేరిట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకు అనుగ్రహించునని యేసు అంటాడు. యేసు మనం ఫలించునట్లు చేస్తాడు, అప్పుడు తండ్రి మన ప్రార్థనలను వింటారు. యెషయా 58:9, 65:24 ఈ వాగ్దానమును ఈ అధ్యాయముల నేపథ్యములో అర్థం చేసుకోవచ్చు. మత్తయి 6:5–8 ఏ విధంగా ప్రార్థన చేయకూడదో తెల్పుతుంది. పరలోకమందున్న మన తండ్రికి మనం అడగక ముందే మనకు కావలసినవేవో నిశ్చయముగా ఆయనకు తెలుసు. మన సహవాసము దేవునితో నిరాటంకముగా కొనసాగుతున్నంత వరకు మన ప్రార్థనలకు మనం జవాబు పొందుతాము. లూకా 18లోని ఎడతెగక ప్రార్థించే విధవరాలు వలె పట్టుదలతో, లూకా 11:8లోని స్నేహితుని వలె ధైర్యముతో ప్రార్థిద్దాము.

**– సహో. టి.బి. ఫ్రాంక్లిన్**
**గ్రాడ్యుయేట్, నాచారం జోన్, హైదరాబాద్**

Contd..from page 10

బట్టి, రాణి తనకు ఇచ్చిన ఘనతను బట్టి, ఎంతో సంతోషించి ఇంటికి వెళ్ళే సమయంలో మొర్దెకైని చూచి ఆ సంతోషం అంతా ఆవిరైపోయింది. పగతో, కోపంతో రగిలిపోయాడు. భార్య, స్నేహితుల సలహాతో మొర్దెకైని అంతం చేయడానికి ఉరికొయ్యను తయారు చేయించాడు. కానీ దేవుడు అతని కుట్రను తారుమారు చేసి మొర్దెకైని హెచ్చించి, రాజు చేత ఘనపరిచాడు. ఈ వరుస సంఘటనలు రాజుకు నిద్రరాకపోవడం, సమాచార గ్రంథంలో మొర్దెకై రాజు ప్రాణాన్ని కాపాడిన సంఘటన... హామాను అదే సమయంలో అక్కడికి రావడం.... మొర్దెకైని ఘనపరచనపేక్షించిన వానికి ఈ ప్రకారం జరుగునని చాటించటం..... యాదృచ్ఛికంగా మనకు కనబడినా అది దేవుని ప్రణాళిక ప్రకారమే జరిగాయని గ్రహించాలి.

రెండవరోజు విందులో ఎస్తేరు తనకు తన ప్రజలకు విరోధంగా హామాను పన్నిన కుట్రను రాజుకు తెలుపగా, రాజు కోపంతో రగులుకొని హామానును అతని ఇంటి వారందిరిని మరణశిక్ష విధించాడు కానీ యూదులకు వ్యతిరేకంగా వ్రాయబడిన రాజాజ్ఞ మాత్రం అలాగే ఉంది. పర్షియా దేశపు చట్ట ప్రకారం ఒక్కసారి చేసిన రాజు శాసనాన్ని మార్చడానికి వీలు లేదు. అయితే రాజు, ఎస్తేరు, మొర్దెకై మునపటి శాసనాన్ని నిలువరించే మరియొక శాసనాన్ని వ్రాయుటకు అనుమతించాడు. (ఎస్తేరు 8:8–10) చాలా త్వరగా తాకీదులు రాజు పేరిట అన్ని ప్రాంతాలకు పంపబడ్డాయి. యూదులు తమను తాము కాపాడుకొనడమే కాదు గానీ తమ శత్రువులను సంహరించే ఆజ్ఞ గల శాసనం ఇది.

దేవుడు మాత్రమే అవజయాలను మహిమకరమైన విజయాలుగా మార్చగలడు. ఆయన ప్రజలు ఆయన మీద ఆధారపడినప్పుడు యూదులకు విరోధంగా ఎవరూ నిలువలేకపోయారు. అన్ని సంస్థానాలలో యూదులను గూర్చి భయము కలిగింది. (9:2) ఆశ్చర్యపడాల్సిన విషయం ఏమిటంటే ఇతరులు అనేక మంది తమ్మును తాము యూదుల ుగా ప్రకటించుకున్నారు. (8:7) ప్రార్థన ద్వారా మనం కూడా ఆశ్చర్యకరమైన సంగతులను మన జీవితంలో చూడగలం.

ప్రార్థనే ఎల్లప్పుడు శ్రమను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుంది. ఉపవాసముండి ప్రార్థించుటకు, ఆయన మార్గములు తెలుసుకొని, దేవుని జ్ఞానముని బట్టి స్పందించుటకు దేవుడు సహాయం చేయును గాక. అధికారుల కొరకు, అవసరంలో ఉన్న వారి కొరకు, హింసింపబడు వారి కొరకు నమ్మకంగా ప్రార్థించుటకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయం చేయును గాక. ఎస్తేరు సేవించిన రీతిని మనమూ ప్రార్థనతో మన తరమును సేవించుకుందామా ?

**– సహోదరి జి. మాధవి సుధీర్ కుమార్**
**స్టాఫ్, యు.ఇ.యస్.ఐ., హైదరాబాద్.**




# 'నెట్'లో చిక్కని చేప

హాసిని... పేరుకు తగ్గట్టుగానే చక్కనిది. సాగే ప్రవాహంలా గలగలా మాట్లాడుతూ, ఎంతో సంతోషంగా హుషారుగా ఉంటుంది. చదువులోనూ ఫస్టే. తను కరీంనగర్‌లో పేరు మోసిన సైకలాజిస్టు డా॥ ప్రసాదరావు గారి ఏకైక పుత్రిక. ఎంతో గారాబంగా పెరిగింది. కానీ తనకున్న స్వేచ్ఛను ఎక్కడా మిస్‌యూజ్ చేయలేదు. అలా ఉండడానికి కారణం ఆమె తండ్రి అన్ని విషయాలు ఎంతో చక్కగా కౌన్సిల్ చేయగలడు. తనది క్రైస్తవ కుటుంబమే, తన తల్లిదండ్రులు విశ్వాసులే గనుక దేవుని పట్ల ఒక మోస్తరు భయభక్తులు ఆమెలో ఉన్నాయి. ప్రసాదరావు గారు ఒకప్పటి EU స్టూడెంట్. తన దగ్గరికొచ్చే ఎంతో మంది స్టూడెంట్స్‌కు బాగా కౌన్సిలింగ్ చేయగలడు. అది దేవుడు తనకిచ్చిన భారం, బాధ్యత మరియు తలాంతుగా భావించి ఎంతో శ్రద్ధగా, జాగ్రత్తగా, ఛాలెంజింగ్‌గా ఉంటాడు. హాసిని వాళ్ళమ్మ ఎంతో నెమ్మదస్తురాలు, ప్రార్థనా పరురాలు, ఉత్తమ ఇల్లాలు.

రంగారెడ్డి జిల్లాలోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో అడుగుపెట్టింది హాసిని. యూనివర్సిటీ వాతావరణానికి త్వరగానే అలవాటు పడింది. తనకు అలాట్ చేయబడిన రూంలో సీనియర్ EU Students ఉన్నారు. అందర్నీ వాకబు చేసి EU Students ఉన్న రూంలోనే హాసిని ఉండటానికి సెట్ చేశాడు ఆమె తండ్రి. ఇలా సెట్ అవడానికి వెనుక తల్లిదండ్రుల ప్రార్థన ఎంతో ఉంది కాబట్టే దేవుడే అలా సెట్ చేశాడు అని చెప్పొచ్చు. అలా రోజులు గడుస్తుండగా త్వరలోనే ఇ.బి.యస్.లకు వెళ్ళడం, దేవున్ని సొంత రక్షకునిగా అంగీకరించడం జరిగిపోయింది. ఒక ఇ.సి.కి కూడా అటెండ్ అయింది.

తన కూతురు హాస్టల్‌లో దూరంగా ఉన్న కారణంగా ఆమెకు ఒక మంచి సెల్ ఫోన్ కొనిచ్చాడు. తన హోదాకు తగ్గట్టే. అప్పటి నుండి ఆ ఫోనే ఆమె లోకం. క్లాసు నుండి బయటకి రాగానే ఏదో కోల్పోయినట్లు ఫోన్ పట్టుకొనేది. ఫేస్‌బుక్‌లు, ఇన్‌స్టాగ్రాం, వాట్సప్‌లు, ట్విట్టర్లు వంటి సోషల్ మీడియాలన్నీ సుపరిచితమయ్యాయి. అందంగా సెల్ఫీలు తీసుకోవడంలో దిట్ట. రోజుకు కనీసం పది ఫోటోలైనా తీసుకోవడం మామూలు విషయం. మారు మనస్సు పొందిందే కాని ఏమంత గొప్ప మార్పు ఆమెలో జరగడం లేదు. సెల్ పిచ్చి మరికాస్త ఎక్కువయింది. దసరా పండుగ దగ్గర పడటంతో సెలవులిచ్చారు. మొదటిసారి ఇంటికి వెళ్ళబోతోంది. తనకు కూడా సంతోషంగా ఉంది. త్వరగానే ఇల్లు చేరింది. ఒంటరిగా ప్రయాణం చేసి ఆత్రంగా తన కోసం ఎదురు చూస్తున్న హాసిని తల్లిదండ్రులు ఆమెను చూడగానే ఊపిరి పీల్చుకున్నారు నిశ్చింతగా. పలకరింపులు, మాట్లాడుకోవడాలు అయిపోయాక ఫ్రెషప్ అయ్యి వచ్చి అమ్మ వండిన 'పాయ కూర'తో తృప్తిగా భోంచేసి, ఫోన్ పట్టుకుని ఆత్రంగా ఫేస్‌బుక్, వాట్సప్ చెక్ చేసుకొని, తన దిండు ప్రక్కనే పెట్టి నిద్రపోయింది ప్రయాణ బడలిక వల్ల. ఆమె రూంలోకి వెళ్ళిన ప్రసాదరావు గారికి హాసిని తల పక్కనే ఫోన్ ఉండటం చూసి అలా ఉండటం ఆరోగ్యానికి మంచిది కాదనుకొని దాన్ని డైనింగ్ టేబుల్ మీద పెట్టబోతూ, ఏదో గుర్తొచ్చినవాడిలా హాసిని చాటింగ్ చేసే ఫేస్‌బుక్, వాట్సప్‌లు, ఆమె పెట్టిన ఫొటోలు, క్లాస్‌మేట్స్ ఫొటోలు అన్నీ చెక్ చేశాడు. ఎక్కడా హాసిని ప్రమాదకరమైన చాటింగ్‌లు గానీ, అబ్బాయిలతో ఫ్రెండ్‌షిప్‌లు గానీ చేయలేదు. ఆరోగ్యకరమైన వాతావరణమే అక్కడ ఉండటంతో హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు. కాని హాసిని అవసరానికి మించి సెల్‌ను ఉపయోగించడం కాస్త బాధ కల్గించింది.

మరుసటి రోజు ఉదయాన్నే ఫ్రెషప్ అయ్యి కింది నుండి డాబా వరకు అల్లుకుని విరగబూసిన జాజితీగ ప్రక్కన నిలబడి మూతి వంకరగా పెట్టి, కళ్ళు బయటికి పెట్టి వివిధ పోజుల్లో సెల్ఫీ తీసుకుంటున్న కూతురుని చూడగానే ప్రసాదరావు గారికి నవ్వొచ్చింది. హాసిని సెల్ఫీలు తీసుకొనేదాకా ఆగి, వేచి చూసి, తర్వాత నెమ్మదిగా పిలిచాడు. హాసిని దగ్గరికి రాగానే ప్రేమగా ఆమె తలపై చేయి పెట్టి నిమురుతూ, కాసేపు ఇక్కడ కూర్చో అని తనకు ఎదురుగా ఉన్న కుర్చీ చూపాడు. ఆ సీన్ చూడగానే హాసినికు అర్థమైంది ఈ రోజు డాడీ ఏదో చెప్పబోతున్నాడని. అలా ప్రసాదరావు గారు పిలవడం, హాసిని వచ్చి కూర్చోవడం

Contd...page 18



# అక్టోబర్ ప్రార్థనాంశాలు

**"మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోక మందున్న నా తండ్రి వలన వారికి దొరుకునని మీతో చెప్పుచున్నాను" - యేసుక్రీస్తు**

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. రామకృష్ణ
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఖమ్మం – సహో॥ దయాకర్
వరంగల్ – సహో॥ అనీల్
స్టాఫ్ – సహో॥ రాజేష్ దాసరి
గ్రాడ్యుయేట్ హెల్పర్ – సహో॥ ఆర్. రోహిన్

**వరంగల్ :**

జరిగిన పర్సనల్ ఇవాంజిలిజం వర్క్ షాప్, గాస్పల్ ఈవెనింగ్ మరియు ఫాలో అప్ కొరకు, మైక్రో ప్రేయర్ సెల్స్ స్టార్ట్ అయినందులకు, జరిగిన ఇసి లకు 70 మంది బాయ్స్, గర్ల్స్ అటెండ్ అగుటను బట్టి స్తుతించండి.

స్టాఫ్ కుటుంబము కొరకు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, నిట్, కెయు మరియు ఇతర కాలేజీలలో విద్యార్థులను రీచ్ అగుటకు, ఇయు విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఎంపిసిలు, హాస్టల్ లో బైబిల్ స్టడీ కొరకైన పర్మిషన్, బ్రదర్ శశీ భూషణ్ తండ్రిగారి ఆరోగ్యం, సెప్టెంబర్ 12–18 వరకు జరుగు డిటిసి నిమిత్తం ప్రార్థించండి.

**మహబూబాబాద్ :**

ఒక్కరోజు ఈ.రిట్రీట్ కు 38 మంది అటెండ్ అగుటను బట్టి, బయ్యారం, మర్రిపెడ అవుట్ రీచ్ ప్రదేశాలను రీచ్ కాగలిగినందులకు స్తుతించండి.

ఇసి క్యాంప్ కు అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్, సిస్టర్ ఉదయశ్రీ అనుదీప్ యొక్క సుఖప్రసవం, అవుట్ రీచ్ ప్రదేశాలలో పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**భూపాలపల్లి :**

సెప్టెంబర్ 21–23 వరకు జరుగు ఇసి నిమిత్తం ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ సునీల్ సుభాస్కర్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
నిజామాబాద్ – సహో॥ జి. మహారాజ్
మెదక్ – సహో॥ నరేందర్
స్టాఫ్ – సహో॥ కె. రవి కుమార్, కామారెడ్డి
సహో॥ సి. హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**నిజామాబాద్ జోన్ 2:**

నూతన కమిటీ, ఇసికి అటెండ్ అయిన గర్ల్స్ కొరకు, క్రమంగా జరుగుచున్న బాయ్స్ బైబిల్ స్టడీస్, తెలంగాణ యూనివర్సిటీ లో బ్రదర్ వెంకటేష్, బ్రదర్ సూర్య ప్రకాష్ లకు లభించిన పిజి సీట్స్ బట్టి స్తుతించండి.

సెప్టెంబర్ 1–3 వరకు బాయ్స్ ఇసి, నూతనంగా అంగీకరించిన గర్ల్స్ ఫాలో అప్, విశ్వాస విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సమర్థవంతమైన బిబియస్ మరియు 1:3, హృద్రోగము తో బాధపడుచున్న సిస్టర్ కవిత సతీష్ తల్లిగారి ఆరోగ్యము నిమిత్తం ప్రార్థించండి.

**మెదక్ :**

బ్రదర్ సైదా ఎంగేజ్‌మెంట్, బ్రదర్ వెంకట రత్నం ఆరోగ్యం బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థులు విశ్వాసములో బలపడునట్లు, స్టూడెంట్స్ డిటి క్యాంప్ అటెండ్ అగునట్లు,

పరిచర్యలో విద్యార్థుల చొరవ, బ్రదర్ సైదా వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**పఠాన్ చెరువు :**

సెప్టెంబర్ 13 న జరిగిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం, సెప్టెంబర్ 18 న జరిగిన ఫార్మేషన్‌డే ప్రోగ్రాం కు 24 స్టూడెంట్స్ మరియు 18 గ్రాడ్యుయేట్లు అటెండ్ అగుటను బట్టి, క్రమమైన బైబిల్ స్టడీస్ మరియు కాంట్రిబ్యూషన్స్ బట్టి స్తుతించండి.

నవంబర్ 7 టెస్టిమోని రిట్రీట్, బ్రదర్ రాజు వివాహం మరియు తండ్రి గారి ఆరోగ్యం, నవంబర్ 24 న బ్రదర్ బుజ్జిబాబు వివాహం, బ్రదర్ బాషా కి వచ్చిన ఉద్యోగ్యం మరియు స్కూటి కొరకు, బ్రదర్ శ్రీనివాస్ నూతన గృహం, సీనియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల మరియు స్టడీస్, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు వివాహం, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీల గురించి, స్థానిక విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**కామారెడ్డి :**

బాయ్స్, గర్ల్స్ ఇసి లలో అటెండ్ అయిన 40 బాయ్స్, 29 గర్ల్స్ గురించి, బ్రదర్ బాలరాజ్ మిజోరాం సెంట్రల్ యూనివర్సిటీ నుండి పిహెచ్ డి వచ్చినందులకు, జరిగిన 3 ఫాలో అప్‌లు, బ్రదర్ రవికుమార్ ఆరోగ్యం మరియు ప్రయాణాల బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థుల ఫాలోఅప్, డిటి క్యాంప్ ప్రిపరేషన్, సెప్టెంబర్ 28న జరగనున్న బ్రదర్ ఆనంద్ వివాహం మరియు ఏర్పాట్లు కొరకు, ఆంటీ సౌందర్య మరియు అంకుల్ సుందరరావులకు మంచి ఆరోగ్యం మరియు వారి పరిచర్య, విద్యార్థులు దర్శనమును అర్థము చేసికొనునట్లు, స్థానిక చర్చిలో ఇయు సండే నిమిత్తం ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ –
సహో॥ బి. ఎన్. శ్రీనివాస రావు
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
హైదరాబాద్ – సహో॥ వై. సత్యవేలు
రంగారెడ్డి – సహో॥ శ్రీకాంత్
స్టాఫ్ – సహో॥ కె. గాబ్రియేల్, హైదరాబాద్
సహో॥ జి. సందీప్, రంగారెడ్డి
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్
స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి. ఎలిజబెత్‌సాలోమోన్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి స్వప్న, హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహో॥ కృపారావు, రంగారెడ్డి

**నాచారం :**

ఇసికి అటెండ్ అయిన వారిని బట్టి స్తుతించండి

న్యూ కాంటాక్ట్ ఇన్ ప్రీమియర్ ఇనిస్టిట్యూట్ (ఐఐసిటి, సిసిఎంబి, స్టార్‌ఐ), న్యూ కాంటాక్ట్ ఇన్ హబ్సిగూడ, న్యూ కాంటాక్ట్ ఇన్ హెచ్‌ఎంటి నగర్, గర్ల్స్ హాస్టల్, ఇ బి ఎస్ కొరకు,. బిబిఎస్, ఈబి ఎస్, ఈజీఎఫ్ లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు , ఇసికు అటెండ్ అయిన వారి ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

**అర్బన్ స్టూడెంట్ సెల్ :**

తార్నాక లో సెల్ కలిగియుండుటను బట్టి, బెంగుళూరు లో జరిగిన అర్బన్ మినిస్ట్రీ ఓరియంటేషన్ క్యాంప్ కు అటెండ్ అయిన డెలిగేట్స్ కొరకు, ఆగష్టు 26 న జీఆర్ఐటి స్టూడెంట్స్ గెట్ టు గెదర్ బట్టి స్తుతించండి.

తార్నాక బైబిల్ స్టడీ ప్లానింగ్ మరియు ఇంప్లిమెంటేషన్, జీఆర్ఐటి స్టూడెంట్స్ ఫాలో అప్, సుచిత్ర, హబ్సిగూడ లో – స్టార్ట్ అయిన నూతన ఇబియస్ ల కొరకు, బ్రదర్ జోయల్ యొక్క తల్లి ఆరోగ్యం, బ్రదర్ జస్టిన్ యొక్క తల్లి బాక్ పెయిన్ నుండి త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించండి.

**మెహిదీపట్నం :**

పాలిటెక్నిక్ స్టూడెంట్స్ కొరకు జరిగిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంకు 70 మంది అటెండ్ అగుటను బట్టి, జియన్‌ఎఫ్ఎయు మరియు లంగర్ హౌజ్ లలో నూతన కాంటాక్ట్స్, రెగ్యులర్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

సీనియర్ స్టూడెంట్స్ మినిస్ట్రీ లో చురుకుగా పాల్గొనునట్లు, పాలిటెక్నిక్ స్టూడెంట్స్ ఫాలో అప్ కొరకు, ఇ క్యాంప్ డెలిగేట్స్ ను సిద్ధపరుచు నిమిత్తం ప్రార్థించండి.

**రామంతాపూర్ :**

జరిగిన ఇసి క్యాంప్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ తమ నిర్ణయాలకు లోబడి జీవించునట్లు, వారి నడవడిక, ప్రవర్తనలో దేవుని సహాయము కొరకై ప్రార్థించండి.

**ఐడిపిఎల్ :**

గత మాసంలో జరిగిన పరిచర్య, ఇసి గ్రౌండ్ వర్క్, ఇసి కి అటెండ్ అయిన 26 గర్ల్స్, 25 బాయ్స్ బట్టి, జరిగిన ఫాలోఅప్ మరియు ఎంపిసి ప్లానింగ్ బట్టి స్తుతించండి.

అందరు దేవునికి సన్నిహితంగా, పరిశుద్ధంగా ఉండునట్లు, ఇయు, ఇజియఫ్ కమిటీలు తమ

బాధ్యతలను ప్రార్థనా పూర్వకంగా నిర్వర్తించునట్లు, ఎంపిసి ప్లానింగ్ మరియు ఇంప్లిమెంట్ చేయునట్లు, సింగల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు మరియు కెరీర్ కొరకు, సిస్టర్ డాలి మరియు సిస్టర్ పుణ్యల జాబ్ సెర్చ్ నిమిత్తం ప్రార్థించండి.

**ఎల్ బి నగర్ :**

ఇ – క్యాంప్ (బాయ్స్:12, గర్ల్స్:4), శ్రీమతి శ్రీ రమేష్, ఉమ మరియు సిస్టర్ సంతోష్ కుటుంబాలు యాడ్ అయినందులకు, ఇసి బాయ్స్ ఫాలో అప్, బిలీవర్స్ రిట్రీట్ బట్టి స్తుతించండి.

గర్ల్స్ ఫాలో అప్, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బిబియస్, ఇబియస్ క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు స్పిరిచ్యువల్ గ్రోత్, దేవుని చిత్తంలో సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహం మరియు జాబ్ నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

జరిగిన వన్ డే రిట్రీట్ బట్టి స్తుతించండి

రాంపల్లి నర్సింగ్ కాలేజీలో బైబిల్ స్టడీస్ ప్రారంభించునట్లు, క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగుటకు, ఇయు స్టూడెంట్స్ అర్థవంతమైన ప్రేయర్ లైఫ్ మరియు క్వయిట్ టైం కలిగివుండునట్లు ప్రార్థించండి

**విద్యానగర్ :**

జరిగిన 4 గాస్పెల్ ఈవెనింగ్స్ (బాయ్స్–2, గర్ల్స్– 2) మరియు ఫాలో అప్స్, ఇసి కి నలుగురు బాయ్స్ అటెండ్ అగుటను బట్టి, క్రమంగా జరుగుచున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

సీనియర్ స్టూడెంట్స్ ఎక్విప్ అయ్యి జూనియర్స్ స్టూడెంట్స్ ను లీడ్ చేయునట్లు, ఇయు, ఇజిఎఫ్ సభ్యులందరూ దర్శనము కలిగి పనిచేయునట్లు, రెగ్యులర్ ఎంపిసి లు, ప్రేయర్ వాక్స్, అన్‌రీచ్డ్ ఏరియాల కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ మరియు వివాహం నిమిత్తం, వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న బ్రదర్ కార్తీక్ కొరకు ప్రార్థించండి.

**మోతీనగర్ :**

ఇవాంజిలిస్టిక్ క్యాంప్ కు అటెండ్ అయిన 6 బాయ్స్, 6 గర్ల్స్, సెప్టెంబర్ 13 న జరిగిన ఇవాంజిలిస్టిక్ రిట్రీట్, స్టూడెంట్స్ ఫాలోఅప్స్ గురించి స్తుతించండి.

అక్టోబర్ 2 ప్రేయర్ డే, అక్టోబర్ 13 టెస్టిమోని ప్రోగ్రాం, స్టూడెంట్స్ ని డిటి క్యాంప్ కు ప్రిపేర్ చేయునట్లు, ఆయుర్వేదిక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ నిమిత్తం ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

సెప్టెంబర్ లో జరిగిన ఇసి, కంబైండ్ గాదరింగ్, ఇయు సండే మరియు బ్రదర్ చైతన్య వివాహం బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ సభ్యులందరూ దర్శనము కలిగి పరిచర్యలో పాల్గొనునట్లు, క్రమంగా ప్రేయర్ వాక్స్ మరియు మైక్రో ప్రేయర్ సెల్స్, అర్ధవంతమైన బిబియస్ లు మరియు విద్యార్థులు క్రమంగా హాజరగునట్లు , నేచర్ క్యూర్ విద్యార్థులు బైబిల్ స్టడీస్ కు రెగ్యులర్ గా వచ్చునట్లు, బ్రదర్ మధు సర్జరీ, బ్రదర్ విశాల్ తల్లి గారి ఆరోగ్యం, డిటి క్యాంప్ కు (ఐజక్, మనోజ్, జేమ్స్ మరియు 3 గర్ల్స్ ను) ప్రిపేర్ చేయునట్లు, బ్రదర్ వికాస్ తల్లి గారి కంటి ఆపరేషన్ నిమిత్తం ప్రార్థించండి.

**మహేశ్వరం :**

బ్రదర్ నాగరాజు మరియు అనురాధ దంపతులకు దేవుడు అనుగ్రహించిన బాబు, బ్రదర్ ప్రసాద్ మరియు శృతి దంపతులకు దేవుడు అనుగ్రహించిన పాప కొరకు స్తుతించండి.

గ్రాడ్యుయేట్లు, స్టూడెంట్స్ ఎంపిసి కలిగియుండుటకు, మెంబర్స్ అందరి స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు బాలెన్సింగ్ లైఫ్ కొరకు, రెగ్యులర్ బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్ :**

ఇసి క్యాంప్ కు 29 మంది స్టూడెంట్స్ అటెండ్ అవ్వడాన్ని బట్టి వారిలో అందరూ దేవుణ్ణి కనుగొనడానికి దేవుడు సహాయం చేసినందుకు, క్యాంప్ వెన్యు విషయంలోనూ, ఆర్థిక అవసరాలలో దేవుడు సహాయం చేసినందుకు, బ్రదర్ యాదగిరి వాళ్ళ తండ్రిగారు భయంకరమైన రోడ్డు ప్రమాదం నుండి తప్పించబడటాన్ని బట్టి స్తుతించండి.

ఇసి కి అటెండ్ అయిన వారికి ఫాలో అప్ ప్రోగ్రాం కొరకు, గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్ చక్కగా దేవుని లో ఎదుగులాగున ఆయన పని పట్ల ఆసక్తి కలిగి పని చేయులాగున ప్రార్థించండి.

**హెచ్.సి.యు :**

ఇ–క్యాంప్, బ్రదర్ వర్మ పిహెచ్ డి కంప్లీట్ అయినందులకు, దేవుని కృపలో స్టూడెంట్స్ అందరి మంచి ఆరోగ్యం, స్టడీస్ బట్టి , బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుచున్నందులకు స్తుతించండి.

ఇసి డెలిగేట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల, నెట్ మరియు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అగుచున్న వారి కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్ మరియు వివాహం,

అవుట్ రీచ్ సెంటర్లు మరియు అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**బి.హెచ్.ఇ.యల్ జోన్ :**

సెప్టెంబర్ 2,3 తేదీలలో జరిగిన ఇ.సి.ని బట్టి సుత్తించండి. ఫాలోఅప్‌కు వచ్చిన విద్యార్థుల కోసం, క్రొత్త విద్యార్థులు బైబిల్ స్టడీస్ కు వస్తున్న దాన్ని బట్టి స్తుతించండి. సహోదరుడు పవన్‌కుమార్, సహోదరి వినీల కుటుంబమును భయంకరమైన కారు ప్రమాదం నుండి దేవుడు కాపాడినందుకు ఆయనను స్తుతించండి.

ఫాలోఅప్‌కు వచ్చిన విద్యార్థులకు మంచి తర్ఫీదు నిచ్చి వారిని విశ్వాసంలో బలపరచుటకు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుటకు, మైక్రోప్రేయర్ సెల్స్ ఉపయోగకరంగా ఉండుటకు, జోషి ఉద్యోగం కోసం సహోదరి విజయ ఆరోగ్యం కోసం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –
నల్గొండ– సహో॥ రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో॥ విజయ్ కుమార్
స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్‌నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**దేవరకొండ :**

కొండమల్లెపల్లి లో మంచిగా జరిగిన ఇసిని బట్టి, బ్రదర్ యాదగిరి తండ్రి గారి స్వస్థత, బ్రదర్ జీవరత్నం గారి కుమార్తెకు సుఖప్రసవము జరిగి పాప జన్మించుట బట్టి సుత్తించండి.

నూతన గ్రాడ్యుయేట్స్, కొండమల్లెపల్లి లో బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**కల్వకుర్తి :**

అందుబాటులో ఉన్న 2 గ్రాడ్యుయేట్ కుటుంబాలు, క్రమంగా స్టాఫ్ విజిట్ బట్టి స్తుతించండి.

పయనీరింగ్ టీం క్రమంగా కళాశాలలను దర్శించునట్లు, బ్రదర్ జగదీశ్, బ్రదర్ రామచందర్ ఇయు బాయ్స్ మినిస్ట్రీలో చురుకుగా పాల్గొనునట్లు, ఇయు మినిస్ట్రీ అవగాహన కలిగిన మరియొక కుటుంబము కొరకు, గాస్పల్ ఈవెనింగ్ ప్లాన్ కొరకు, ఇయు మినిస్ట్రీని స్థానిక చర్చి వారు అర్థము చేసుకొనునట్లు, అక్టోబర్ 2 న జరుగనున్న ప్రేయర్ డే నిమిత్తం ప్రార్థించండి.

**వనపర్తి:**

క్రమంగా జరుగుచున్న ఇబియస్,బిబియస్, ఎంపిసి లు, జరిగిన కమిటీ మీటింగ్ మరియు ఇజిఎఫ్ కమిటీ సభ్యులు బ్రదర్ అంజమ్మ మరియు బ్రదర్ నరేశ్, బ్రదర్ రంగస్వామి కి వచ్చిన బెస్ట్ టీచర్ అవార్డు, గోపాలపేట లో నూతనంగా ఆరంభమైన ఇబీయస్ బట్టి స్తుతించండి.

అవుట్ రీచ్ సెంటర్ కొరకు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం, ఎంపిసి లు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి

**నాగర్ కర్నూలు:**

ఇజియఫ్ ప్రారంభించుట బట్టి, గర్ల్స్ ఇసి క్యాంప్ కు అటెండ్ అయిన ఇద్దరు విద్యార్థులు నవీన, శ్రావణి ల గురించి, రాజు బిఎడ్ పరీక్షలు మంచిగా రాసినందుకు, నూతనంగా యాడ్ అయిన కుటుంబం బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్ల చొరవ, గాస్పల్ ఈవెనింగ్ బాయ్స్ మరియు గర్ల్స్ కొరకు ప్లాన్ చేయుటకు, స్థానిక సంఘము వారు ఇయు పరిచర్యను అర్థము చేసుకొనునట్లు, స్థానిక విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్ల నిమిత్తం ప్రార్థించండి.

**జడ్చర్ల :**

ఫెలోషిప్ రిట్రీట్ మరియు పిల్లలమర్రి పిక్నిక్, కంబైండ్ గాదరింగ్ ప్రోగ్రాం, ఇయు సండే, క్రమంగా జరుగుచున్న బిబియస్, ఇబియస్ లను బట్టి స్తుతించండి.

యుఇఎస్ఐ ప్రేయర్ డే, నూతన విశ్వాస విద్యార్థులు డిటి క్యాంప్ కు అటెండ్ అగునట్లు, స్టూడెంట్స్ ఇబియస్ మరియు బిబియస్ లకు క్రమంగా వచ్చునట్లు, ఇయు మరియు ఇజియఫ్ కాంట్రిబ్యూషన్స్ క్రమంగా ఇచ్చునట్లు, స్టూడెంట్స్ హెల్త్ మరియు స్టడీస్, గ్రాడ్యుయేట్ కుటుంబాలు వారి పిల్లల నిమిత్తం ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్ :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్, పర్సనల్ ఇవాంజిలిజం వర్క్ షాప్ మరియు స్టేట్ ట్రెజరర్స్ మీట్ అటెండ్ అగుటను బట్టి, ఫెలోషిప్ రిట్రీట్, సెప్టెంబర్ 18 న జరిగిన ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

ఎఫెక్టివ్ బైబిల్ స్టడీస్, ప్రోగ్రామ్స్ కొరకు

ఒక పర్మినెంట్ వెన్యు, సింగింగ్ లో ఇంప్రూవ్ అగుట కొరకు, స్టూడెంట్స్ ను అన్ని కాంప్స్ కు పంపులాగున, కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం, యుఇఎస్ఐ ప్రేయర్ డే, ఇయు సండే నిర్వహించునట్లు, అన్ని కాలేజీలలో ఇబియస్ ప్రారంభించునట్లు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్లు దేవునితో సన్నిహితంగా జీవించునట్లు, లోకల్ స్టూడెంట్స్ కొరకు, బ్రదర్ కాలేబ్ మంచి ఆరోగ్యం కొరకు, బ్రదర్ రామస్వామి ఆరోగ్యం మరియు రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**సూర్యాపేట :**

బ్రదర్ చిట్టిబాబు కుటుంబంలో దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

బ్రదర్ రాజు ఆరోగ్యం, సిస్టర్ వల్లి మరి యు సిస్టర్ యశోద ఆరోగ్యం, ఇబియస్ బిబియస్ మైక్రో ప్రేయర్ సెల్స్ గురించి, గర్ల్ మినిస్ట్రీ కొరకు, స్టూడెంట్స్ స్టడీస్ లో ఎక్సెల్ అగునట్లు మరియు కాలేజీలో విట్నెస్ కలిగి ఉండుటకు, సీనియర్ అడ్వైజర్ కుటుంబం నిమిత్తం ప్రార్థించండి.

**కొత్తకోట :**

జరుగుతున్న బిబియస్ బట్టి స్తుతించండి.

మైకో ప్రేయర్ సెల్స్, బిబియస్ లు అర్థవంతంగా మరియు క్రమంగా జరుగునట్లు, ఇసి కి అటెండ్ అయిన స్టూడెంట్స్ అందరు డిటి క్యాంప్ కు అటెండ్ అగునట్లు, స్టూడెంట్స్ క్వయిట్ టైం మరియు ప్రార్థనా జీవితం, స్టడీస్ కొరకు, స్టూడెంట్స్ దర్శనం కలిగి పనిచేయునట్లు ప్రార్థించండి.

Contd.. from page 13

వాళ్ళకి కొత్త విషయం కాదు. అదే సమయానికి హాసిని వాళ్ళమ్మ మూడు కప్పులు కాఫీ పట్టుకుని వచ్చి వారిద్దరి కీ అందించి తను కూడా కూర్చుంది ప్రక్కనే ఉన్న కుర్చీలో. కాఫీలోని కమ్మదనాన్ని ఆస్వాదిస్తూ... సోషల్ మీడియాలో ఉన్న ప్రయోజనాల కంటే చాలా నష్టాలే జరుగుతున్నాయి తెల ుసా తల్లీ... అన్నాడు. ఉహూ... అంటూ తెలీదని తలూపింది హాసిని కాఫీ తాగుతూనే. ఇలా ఎందుకు చెప్తున్నానంటే, ఫేస్‌బుక్‌లో ఫోటోలు పెట్టడం, వాట్సప్‌లో చాటింగులు చేయడం, అమ్మాయిలకు అసలు మంచిది కాదు. వీటిని అవకాశంగా తీసుకొని కొందరు ఆకతాయి అబ్బాయిలు అమ్మాయిలను వేధిస్తూ వారి భవిష్యత్తుకు, వారి ప్రాణాలకు అడ్డుబండలుగా తయారవుతున్నారు. ఇవన్నీ రోజూ వార్తల్లో చదివేవే, వినేవే, ఇవే గాక ప్రతి మనిషి రోజుకు మూడు గంటలు కంటే ఎక్కువగా తన మొబైల్‌ను ఉపయోగిస్తే నోమోఫోబియా ఉన్నట్లే, నోమోఫోబియా పేరు వినగానే అర్థం కానట్లు తండ్రివైపు చూసింది హాసిని, తన చేతిలో ఉన్న కాఫీ కప్పును ప్రక్కన పెడుతూ చిరునవ్వు నవ్వి మళ్ళీ కంటిన్యూ చేశాడు. ప్రసాదరావు గారు ఈ టాపిక్‌ను.

నోమో అంటే నో మొబైల్, ఫోబియా అంటే ఉండలేని పరిస్థితి. మొబైల్ లేకుండా ఒక క్షణము కూడా ఉండలేని పరిస్థితిలో ఉన్న వాళ్ళకు ఇది వర్తిస్తుంది.

ఫేస్‌బుక్ మెయిన్ ఆబ్‌జెక్టివ్ ఏమిటంటే మన సమయాన్ని, మన అటెన్షన్‌ని వారి సైట్ పైన ఉంచుకోవడం అందుకే వారు 'లైక్' బటన్‌ను సృష్టించారు. మన ఫోటోలు, కామెంట్లు ఎవరైనా లైక్ చేస్తే మనలో 'డాకుమైన్' అనే హార్మోను ఉత్పత్తి అవుతుంది. దీంతో ఇంకా ఫొటోలు పెట్టాలని, అందరూ మన ఫొటోలకు లైక్‌లు కొట్టాలని ఇన్స్పిరేషన్ వస్తుంది. దీనినే "సోషల్ మీడియా వ్యాలిడిటీ ఫీడ్ బ్యాక్ లూప్" అంటారు. కొంతమంది రీసెర్చర్స్ ఏమి చెప్పారంటే ఎపుడూ సోషల్ మీడియాతో గడిపే వారి బ్రైన్ స్కాన్ చేసినపుడు హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ తీసుకొనే వారిలో జరిగే మార్పులే వీరిలో ఉన్నాయట, అని చెప్తూ హాసిని వింటున్నదా? లేదా ? అని గమనిస్తూ... చెప్పడం ఆపాడు.

అంటే దీని సొల్యూషన్ ఏంటి డాడీ? సెల్‌ఫోన్ పూర్తిగా పక్కన పడయడమేనా? అంది ప్రశ్నార్థకంగా!

ఆమె ముఖంలో కనిపించే డౌట్స్‌ను చదువుతున్నట్లుగా నవ్వి, మాట్లాడటం మొదలు పెట్టారు ప్రసాదరావు గారు. ఆయన అలా మాట్లాడుతుంటే, ఆయన భార్య శాంత, కూతురు హాసిని ఆసక్తిగా వింటున్నారు.

మనము మన సమయాన్ని మనకు ఉపయోగకరమైన విషయాల పట్ల పెట్టాలి తప్ప ఎప్పుడూ ఎంటర్‌టైన్ చేసే విషయాల పట్ల పెడితే మన పనులు జరుగవు. ఒక మంచి ఇ.యు స్టూడెంట్ స్టడీస్, క్వయిట్ టైం, పి.బి.యస్, సహవాసం, సాక్ష్యం వంటి వాటిలో ఎదగాలి. సమాజానికి, సంఘానికి సేవ చేయు యేసు క్రీస్తు ప్రభువు శిష్యులుగా ఎదగాలి అన్నాడు ఆపి. ప్లీజ్ కంటిన్యూ ఇట్ డాడి అన్నది హాసిని. తన కూతురికి తను చెప్పే విషయాల పట్ల ఉన్న ఆసక్తికి లోలోపల సంతోషపడుతూ... ఇలా చెప్పాడు. "మోటివేషనల్ రీసెర్చ్" ప్రకారం "సెల్ఫ్ డిటెర్మినేషన్ థియరి" అని ఒక థియరి ఉంది. బయటి నుంచి ఎన్ని ఆకర్షణలు మన పనిని చెడగొట్టినా, మనలో ఉంటే మోటివేషన్‌తో వాటిని అధిగమించడం. ఈ విధంగా మనముండాలి అంటే మనలో మూడు ఫ్యాక్టర్స్ ఉండాలి.

**1. అటానమి** :- మనము చేసే పని మీద మనకు కంట్రోల్ ఉండాలి.

**2. రిలేటెడ్‌నెస్** : - మనము చేసే పని వల్ల మన ఫ్యామిలీ బాండింగ్ పాడవకూడదు అంటే మనము ఇంట్లో ఉన్నప్పుడు ఎవరితో ఏమీ మాట్లాడకుండా ఫోన్‌వైపే చూస్తూ బిజీగా ఉంటే మన ఫ్యామిలీతో రిలేషన్ దెబ్బతిన్నట్లే.

**3. కాంపిటెన్స్** : - మనము చేసే పని మనకు ఉపయోగకరంగా ఉండటమే గాక, మనకు తృప్తిని, విలువనివ్వాలి.

ఈ మూడు ఫ్యాక్టర్స్‌ను దృష్టిలో ఉంచుకొని మన సమయాన్ని కరెక్ట్‌గా వినియోగించుకోవాలి. సోషల్ మీడియాను ఉపయోగించడములో తప్పు లేదు. కాని

Contd... page 20




# Text : LUKE 18:1-8

## Author : LUKE

లూకా సువార్తలో "ప్రార్థన" యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రాధాన్యతను ఎక్కువగా చూడవచ్చు.

1. యేసు క్రీస్తు ప్రార్థించిన సందర్భాలు :

లూకా 3:21, 5:16, 6:12, 9:18,28, లూకా 11:1, 22:32

యేసు వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువు వలె ఆయెను – లూకా 22:44

2. యేసు తన శిష్యులతో కూడా ప్రార్థన చేయవలసిన ఆవశ్యకతను తెలియజేసెను.

ఎ. మిమ్మును బాంధిచువారి కొరకు ప్రార్థన చేయుడి – 6:23, బి. ప్రార్థన నేర్పెను, ప్రోత్సహించెను. – 11:1–3, సి. హెచ్చించుకొనుట × తగ్గించుకొనుట – 18:19–4, డి. నా మందిరము ప్రార్థన మందిరము – 19:46, ఇ. హెచ్చరిక – 20:47, ఎఫ్. శోధనలో ప్రవేశించకుండునట్లు – 22:40,46.

సమస్యల వుటల్లో సమాధానము కరువై, మనోవేదనతో మానసికంగా విసిగిపోయి, నిరుత్సాహంతో నిరీక్షణను కోల్పోయి, 'ప్రార్థననే' ఆయుధమును మరచి, చేపట్టకయుంటివా, అందుకే... ప్రభువీలాగు సెలవిస్తున్నాడు.

**విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెను. – లూకా 18:1**

### 1. 'విసుకక' అని యేసు చెప్పిన తాత్పర్యము ఏ మైయుండవచ్చును ?

♦ విసిగిపోవటం, నిరుత్సాహపడటం యొక్క సందర్భము ఎ. ప్రార్థించడం మానుకోవడం, బి. దేవుని మీద ఆధారపడకపోవడం, సి. తన ప్రాధాన్యతలు మార్చుకోవడం, డి. ఓర్పును / సహనం కోల్పోవడం, ఇ. విశ్వాసం సన్నగిల్లిపోవడం, ఎఫ్. తనకు కలిగిన సమస్యను ఎక్కువగా ఎంచుకొని, దేవున్ని అర్థం చేసుకోలేకపోవడం, జి. దేవుని దీర్ఘశాంతమును గ్రహించలేకపోవడం, హెచ్. దేవున్ని మరచిపోవడం, ఐ. ఓడిపోవడం, స్వతహాగా వెనుకంజ వేయడం, జె. దేవునికి దూరమవడం.

### 2. 'నిత్యము' ప్రార్థన చేయుచుండవలెననుటకు యేసు ఉద్దేశ్యము ఏమిటి ?

నిత్యము ప్రార్థించుట అనగా ముగింపు లేకుండా ప్రార్థిస్తూనే ఉండటం అని గానీ, దీర్ఘ ప్రార్థనలు చేయుటం అని గానీ, అందరూ గుర్తించాలని గట్టిగా అరుస్తూ ప్రార్థించటం గాని కాదు. (లూకా 20:47)

→ పని చేయవలసిన సందర్భములో ప్రార్థన చేయటం కూడా కాదు (నిర్గమ 14:15)

### 3. న్యాయాధిపతి యొక్క లక్షణాలు ?

✶ దేవునికి భయపడనివాడు, ✶ మనుష్యులను లక్ష్యపెట్టు వాడు కాదు, ✶ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించువాడు కాదు, ✶ అన్యాయస్థుడు, ✶ ఇతరుల సమస్యలు తనకు ఇబ్బందికరముగా కలిగినప్పుడే పరిష్కరించాలనే అభిప్రాయం గలవాడు.

### 4. న్యాయాధిపతి న్యాయము తీర్చుటకై నిర్ణయించుకొనుటలో ఆ విధవరాలి ప్రయాస ఎలాంటిది ? నీ ప్రయాసను గూర్చి ఆలోచించుకొనుము ?

✶ తరచుగా వెళ్ళటం, ✶ తొందర పెట్టడం, ✶ మాటిమాటికి వెళ్ళి, గోజాడటం, ✶ తిరస్కరించబడినా ప్రాధేయపడటం, ✶ నిరీక్షణతో ఎదురు చూడడం, ✶ సహనము కలిగియుండటం.

### 5. ప్రార్థనకు దేవుని నిశ్చయత గూర్చి బైబిలు ప్రస్తావన ?

✶ త్వరగా న్యాయము తీర్చును, ✶ నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను, ✶ నన్ను అడుగుము – కీర్తన 2:8, మత్తయి 7:7, ✶ ఆయన చెవులు వారి ప్రార్థనల వైపుననున్నవి – 1 పేతురు 3:12.

### 6. దేవుని "దీర్ఘశాంతము" అనగా అర్థమేమిటి ?

✶ తగిన కాలమున (కీర్తన 104:27)

### 7. నీ సమస్యలన్నింటికి, దేవుని దీర్ఘశాంతముతో పోల్చి చూడుము ?

"ప్రార్థన తప్పక తగిన ఫలితాలనిస్తుందని, ఆలోచించేందుకు నా విశ్వాసం నన్ను నడిపిస్తోంది. పరిస్థితు లన్నింటినీ చక్కబెట్టమని దేవునికి నేను చేసే ఒక్కరోజు ప్రార్థన ఏమాత్రం వృధా కాదు." – జేమ్స్ గిల్మోర్.

– సహో. ఓబులేసు
స్టాఫ్, మహబూబ్‌నగర్.

Contd...from page 18
ఎందుకు ఉపయోగిస్తున్నాం ? ఎంత సమయం ఉపయోగిస్తున్నాం అనే విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఇలా చేస్తే సోషల్ మీడియా సైట్ పైన మన అటెన్షన్ని, సమయాన్ని వృథాగా పెట్టలేము.

"సెల్‌ఫోన్ మన అరచేతిలో ఇమడాలి తప్ప దాని కంట్రోల్‌లోకి మనము వెళ్ళకూడదు" అన్నాడు. "బైబిల్ ఏం చెప్తున్నదంటే దినములు చెడ్డవి కనుక మీరు సమయాన్ని పోనియ్యక సద్వినియోగం చేసుకొనుచు అజ్ఞానుల వలె గాక జ్ఞానుల వలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూసుకొనుడి. మరియు మద్యముతో మత్తులై యుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు" అంటూ "ఆ రోజుల్లో మద్యం వారిని మత్తులుగా చేస్తే నేడు "సెల్‌ఫోన్" తనదైన శైలిలో యువతను మత్తులుగా చేస్తుంది" అన్నాడు. ప్రభు యేసు రక్తములో కడగబడి విమోచింపబడ్డావు. ఆయన సొత్తుగా చేయబడ్డావు. నీవు ఆయన బిడ్డవి. నీవు ఏదో అందరిలాగా జీవించడం, నిరీక్షణ లేని ఇతరుల వలె ఉండటం దేవుని చిత్తం కాదు. నీ పట్ల ఆయన ఉద్దేశ్యాలు నెరవేరాలి అంటూ కలుగజేసుకుంది శాంత తన కూతురుతో. నాపట్ల ఆయన ఉద్దేశ్యాలు తెలసుకోవడమెలా? అంటూ ప్రశ్నించింది హాసిని. ఆయన వాక్యాన్ని ధ్యానించడం ద్వారా నీ పట్ల ఆయన ఉద్దేశ్యాలు, నీవు నడువవలసిన మార్గాలు, నీవు తెలుసుకుంటావు అన్నాడు ప్రసాదరావు గారు. ప్రార్థన చేసుకోవడం, సహవాసంలో ఎదగడము వల్ల దినదినము ఆయనకు దగ్గరవుతావు. ఆయన స్వారూప్యం లోనికి మార్చబడతావు అన్నది శాంత.

ఇవన్నీ వింటున్న హాసిని కళ్ళల్లో నీళ్ళు నిండాయి. మనసంతా చాలా ఆనందంగా, ప్రశాంతంగా అనిపించింది. హాసిని కళ్ళలోని నీళ్ళు చూసిన ఆమె తల్లిదండ్రులిద్దరూ కలవరపడి దగ్గరికి రాగానే వారిద్దరినీ తన చేతులతో చుట్టేసి "థ్యాంక్స్ డాడ్! థ్యాంక్స్ మామ్! ఇంత మంచి తల్లిదండ్రులను నాకిచ్చినందుకు నా మనసారా దేవునికి కూడా థ్యాంక్స్ చెప్తున్నా" అంది. "మీరిలా నన్ను కౌన్సిల్ చేయకపోతే నేను నెమ్మదిగా 'నెట్'లో చిక్కుకున్న చేపలా గిలగిల కొట్టుకొని పోయేదాన్నేమో?" అంది. "బుద్ధిమంతుడు అపాయం వచ్చుట చూసి దాగును: బుద్ధిహీనుడు యోచింపక దానిలో పడును" అంది శాంతమ్మ తన కూతురుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ.

**– సహోదరి శ్యామల కృపారావు,**
**ఎ.జి. జోన్, రంగారెడ్డి.**

కవిత

## ప్రళ(ణ)యా "మృత" వర్షం

వాన కోసం ఎన్నో ఎదురు చూపులు

బీడుబారిన నేలను మెత్తగా చేస్తుందేమో అని

వాన కోసం ఎన్నో ఎదురు చూపులు

కల్మషం, కఠినత్వాన్ని, మనస్పర్థలను కడిగేస్తుందేమో అని

వాన కోసం ఎన్నో ఎదురు చూపులు

అనుకున్నట్టుగానే వచ్చేసింది...... అరె...... అది వాన కాదు... ప్రళ(ణ)యం.....

కేరళ రాష్ట్రంలో వరద మనుష్యులను, పశువులను, పంటలను ముంచెత్తితే, ఇక్కడ తెలుగు రాష్ట్రాలలో

ప్రళ(ణ)యం మనస్సులను ముంచి, పశుతత్వం పెంచి, పచ్చని పంటలాంటి జీవితాలను తుడిచిపెట్టేసింది.

ఇంతకీ ఏమిటది............ అదే ప్రణయా"మృత" వర్షం.

బీడు బారిన భూములు వాన నీటిలో మెత్తపడడం ఏమో కాని మెత్తనైన మానవ హృదయాల విద్వేషంతో బీడుబారాయి. కల్మషం, కఠినత్వాన్ని వాన నీరు కడిగేయడం ఏమో గాని ఎర్రని రక్తం రహదారుల మీదకు ఎగసి

మానవత్వాన్ని కడిగేసింది.

ఇంతకు ముందు, మొన్న, నిన్న, ఈ రోజు

పేర్లు వేరు, ప్రాంతాలు వేరు కాని అందరి ద్వారా చిందింది మాత్రం ఎర్రని రక్తం.

సిలువలో యేసయ్య చిందించిన రక్తంలో పాపక్షమాపణ ఉందని మనకు తెలుసు, పాపం వారికేం

తెలుసు....... నిజమే.......... పాపం....... పాపం......!!

"పాపము యొక్క పాపమే ఇదంతా" అని ఊరుకుందామా...... లేక సిలువలో యేసయ్య రక్తం చిందించాడు....ఇంకెవరూ చిందించనవసరం లేదు అని సువార్తను దిక్కులు పిక్కటిల్లేలా ప్రకటిద్దామా?

రహదారుల మీద రక్తం చిమ్మడం ఆగేదెప్పుడు ?? సువార్త ప్రకటన జరగకుంటే.... రక్తం ఏరులై ప్రవాహంగా

పారుతూనే ఉంటుంది.

అరె, అవునా?? మరొక ఘోరం జరిగిపోయింది. మనము ఇలా దిక్కులు చూసన్తా, మీన వేషాలు

లెక్కిస్తుండగానే ఇంకొకరి రక్తం వొలికింది... కనీసం ఇప్పుడైనా......... ?

**-సహో. సందీప్, స్టాఫ్, రంగారెడ్డి**

చరిత్ర

## చరిత్ర పుస్తకంలో పెద్దపల్లి

2009 వరకు పెద్దపల్లి యస్.టి.పి.సి. గోదావరి ఖని ఇయుకు ఔట్‌రీచ్‌గా ఉండేది. సహోదరులు డేవిడ్ రాజు, ఆనంద్ జోసెఫ్, శాంతిరాజు, డేవిడ్ ఇ.బి.యస్, బి.బి.యస్‌లు క్రమంగా జరిపేవారు.

2009లో గుంటూరు నుండి సహో. లూకయ్య, నిర్మల కుటుంబంగా పెద్దపల్లి వచ్చారు. వీరు స్థానిక బి.యిడి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసేవారు. ఇయు పరిచర్యలో పాల్గొనేవారు.

2010లో దేవుని కృపను బట్టి సహో జయరాజ్, కవిత కుటుంబము, సహో. సంతోష్, స్వర్ణ కుటుంబము, సహో ప్రసాద్, ప్రసన్న కుటుంబముల పరిచర్యలో పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థులు ఝాన్సీ, నాగరాజులు ఇయుకు రావడం ప్రారంబించారు. సహో. శ్రీనివాస్ కుటుంబం సెప్టెంబరు 2010లో యస్.టి.పి.సి ఇ.జి.ఎఫ్‌తో జాయిన్ అయ్యారు. ఒక సంవత్సరం పాటు కుటుంబంగా పెద్దపల్లి ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీని కొనసాగించారు. ఆ సమయంలో సహవాసం బలపడింది. స్టాఫ్ అప్పారావు కుటుంబం కూడా దర్శించి బలపరచేవారు.

2014లో సహో. లూకయ్య గారు సంఘ పరిచర్యకు దేవుని ద్వారా పిలువబడగా సహో నిర్మల ప్రభుత్వ ఉద్యోగములో ఎంపిక కాబడి వారు పెద్దపల్లి విడిచి వెళ్ళవలసిన పరిస్థితి వచ్చింది. ఒక సంవత్సరం తరువాత సహో. రాంబాబు, ద్రాక్షవల్లి కుటుంబం పెద్దపల్లి ఇ.జి.ఎఫ్‌లో చేర్చబడ్డారు. సింగిల్ లేడీ గ్రాడ్యుయేట్‌గా ఉన్న సహోదరి ఝాన్సీ ప్రారంభం నుండి పరిచర్యలో చురుకుగా పాల్గొంటూ వివాహానంతరం పెద్దపల్లి నుండి వెళ్ళిపోవడం జరిగింది.

2016లో సహోదరుడు వంశీ స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా కాల్వలశ్రీరామ్‌పూర్ నందు ఉద్యోగం చేస్తూ పెద్దపల్లి ఇ.జి.ఎఫ్‌కు క్రమంగా వచ్చేవారు. పూర్వ విద్యార్థి అయిన సహో. రాజ్ కుమార్ పెద్దపల్లిలో గ్రాడ్యుయేట్‌గా పరిచర్యలో పాల్గొన్నారు. సహో నాగరాజు, దివ్య కుటుంబం, సహో శ్రీధర్, సహోదరి శిరీష, సహోదరి వనిత క్రమంగా ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీస్‌కు హాజరయ్యేవారు. సహోదరి ప్రసన్న, సహో జయరాజ్ పెద్దపల్లి నుండి బదిలీ అయ్యారు. పెద్దపల్లి పరిచర్య కోసం మనం ప్రార్థించాలి. నూతన విద్యార్థుల పరిచయాల కొరకు ప్రార్థించాలి.

ప్రార్థించండి :

ఎలాంటి ఆటంకములు లేకుండా పరిచర్య కొనసాగుటకు, బైబిల్ స్టడీస్, యం.పి.సి., ఇ.జి.ఎఫ్ క్రమంగా జరుగుటకు, యువ గ్రాడ్యుయేట్లు పరిచర్యలో క్రమంగా పాల్గొనుటకు, ఇ.జి.ఎఫ్ సహవాసం కలిగి ఉండుటకు.

– సహో. శ్రీనివాస్,
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్, కరీంనగర్

## WANTED

### STAFF for UESI- TELANGANA OFFICE

QUALIFICATION:

1. Born again experience with sound doctrinal convictions.
2. EU background and having definite call for students' ministry.
3. Any secular degree with working computer knowledge.
4. Reasonably Good at Telugu and English languages.

Please Note:

1. Salary will be paid according to the approved pay structure
2. Send your requisition letter to sudhirsoni2000@gmail.com
3. Please apply before 25th October 2018

### SITE ENGINEER FOR TELANGANA STUDY CENTRE

QUALIFICATION:

1. Born again experience with sound doctrinal convictions.
2. EU background and willing to own the project.
3. Should be a graduate in civil engineering with working knowledge.
4. Willing to stay till the end of the project, 1st November 18- 31st May 2019.

Please Note:

1. Salary will be paid according to the approved pay structure
2. Send your requisition letter to **sudhirsoni2000@gmail.com**
3. Please apply before 25th October 2018




# దేవుని సృష్టిపై
## క్రైస్తవుని దృష్టి

“గాడ్స్ ఓన్ కంట్రీ” గా పిలవబడే కేరళ రాష్ట్రం, ప్రకృతి సహజసిద్ధమైన అందాలకు, కళలకు, పర్యాటకుల ఆహ్లాదానికి ఒక చిరునామా. కానీ ఇటీవల సంభవించిన వరదలు, కొన్ని కోట్ల మందిలో కలవరం రేపాయి. రాష్ట్రం ఒక్కసారిగా అతలాకుతలమైంది. ఇళ్లు, శవాలు కొట్టుకుపోయాయి, కొన్ని ఊళ్లు ఊడ్చి పెట్టుకుపోయాయి. కనుచూపు మేర నీటితోను, కేరళ మొత్తం కన్నీటితోను నిండిపోయింది. మొత్తం 14 జిల్లాలలో, 11 జిల్లాలు పూర్తిగానూ, 2 జిల్లాలు పాక్షికంగానూ దెబ్బతిన్నాయి. అధికారుల లెక్క ప్రకారం సుమారు 400 మందికి పైగా మృతిచెందారు. వేలాదిమంది దిక్కులేనివారిగా నిరాశ్రయులయ్యారు.

ఈ ప్రళయానికి కారణం మానవ తప్పిదమే అంటున్నారు పర్యావరణవేత్తలు. నిపుణుల సలహాలు పట్టించుకోకపోవడం వల్ల, ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల, మైనింగ్ త్రవ్వకాల వల్ల, కొన్ని నిర్మాణాలు చేపట్టటం వలన ఇలా జరిగిందని చెప్తున్నారు.

ఇంతకు ఈ విపత్తులమీద క్రైస్తవుని దృక్పథం ఎలా ఉండాలి? క్రైస్తవ్యానికి ఈ ప్రళయం నేర్పుతున్న పాఠం ఏంటి ? దేవునియొక్క సృష్టిని ఏవిధంగా అర్థం చేసుకోగలం ? ఈ భూమి ఎవరిది, మన బాధ్యత ఏంటి ? అనే విషయాలు ఒకసారి ఆలోచిద్దాం.

దేవుడు భూమిని మంచిదిగా సృజించెను కానీ, ఆదాము హవ్వల అవిధేయత వలన భూమి శపించబడినట్టుగా వాక్యంలో చదువుతాం. అప్పటినుండి మానవుడు దేవున్ని విడిచిపెట్టి, తన ఇష్టానుసారంగా జీవించటం మొదలుపెట్టాడు. మానవునికి దేవునితోనూ, సృష్టితోనూ, ఇతర మనుష్యులతోనూ సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి.

అప్పటినుండి దేవుని సృష్టిపై మానవుని బాధ్యతారహిత ప్రవర్తన వలన అనేకసార్లు విపత్తులు వచ్చినట్లుగా చరిత్రలో చూస్తాం. దీనికి దేవుని వాక్యం కూడా సాక్ష్యమిస్తుంది. మానవులలో అసమానత్వం, అధర్మం, అన్యాయం, దురాశ, స్వార్థం బాగా పెరిగి, పర్యావరణ విపత్తులకు కారణం అయ్యి, దేవుని సృష్టినే నాశనం చేస్తున్నాయి. దీనికి కేరళ ప్రళయం ఒక చక్కటి నిదర్శనం. ఈ భూమి యెహోవాదే అని కీర్తన 24:1 చెప్తుంది. భూమిని ఆయన నరులకిచ్చియున్నాడు అని కీర్తన 115:16 చెప్తుంది.

ఇంతకు ఈ భూమి ఎవరికి చెందింది? భూమిని సృష్టించడం ద్వారా దేవునికి చెందింది, తర్వాత మనకు అప్పగించటం ద్వారా మనకు చెందింది. అంటే దానిఅర్థం మనకు పూర్తిగా అప్పగించేసి తన హక్కులు వదిలేసుకున్నట్టు కాదుగాని, ఆయనపక్షంగా బాధ్యతలు తీసుకొని, సంరక్షించి, అభివృద్ధి చేయాలని ఆయన మనకు అప్పగించాడు. అప్పుడు ఏ విధంగా భూమితో మంచిసంబంధం కలిగి ఉండగలం? దేవుడు భూమిని సృష్టించి, మనకిచ్చాడు అని గుర్తుంచుకుంటే భూమిమీద ఉండే అనేక లోకరీతి భావాలను విడిచిపెట్టి, భూమితో మంచి సంబంధాన్ని కలిగి ఉండగలం. ఉదాహరణకి....

దేవుని వాక్యం చెప్తుంది..... దేవుడు వారిని ఆశీర్వదించెను: ఎట్లనగా మీరు ఫలించి, అభివృద్ధి పొంది, విస్తరించి, భూమిని నిండించి, దానిని లోపరచుకొనుడి: సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది -1 :26). ఇక్కడ లోపరచుకొనుడి, ఏలుడి అన్న పదాలు గమనిస్తే ఇది దేవుడు మానవునికి ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తిగత మరియు సాంఘికపరమైన ఆజ్ఞగా ఉందని అర్థం అవుతుంది.

మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదేను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను (ఆది -2 :15). ఈ వాక్యం గమనిస్తే దేవుడు ఆదాము పాపం చేయకముందే తనకు బాధ్యతను ఇచ్చాడు అని అర్థం అవుతుంది.

ఒకసారి ఆలోచిద్దాం. దేవుడు ఈ భూమిని

సృష్టించి, నాశనం చేయటానికి మనకు ఇచ్చాడా? ఆ అధికారం మనం నమ్మకంగా, ఒక గృహనిర్వాహకుని వలె బాధ్యత తీసుకొని, ఒక ఉత్తరవాదిగా ఉండుటకు మాత్రమే ఇవ్వబడింది గాని, భూమిని నాశనం చేయడానికి కాదు కదా.! కాబట్టి, మానవులకు భూమికి మధ్య ఉండవలసిన మంచి సంబంధం, మన వంతు బాధ్యత వహించి, సృష్టి అభివృద్ధిలో భాగంగా ఉండాలేగాని, నాశనం కావడానికి కారణం కాకూడదు.

నిజానికి మనము కూడా దేవుని సృష్టిలో ఒక భాగమే, ఇతర జీవరాసుల వలె మనం కూడా దేవుని మీద ఆధారపడేవారమే అనే విషయం చాలాసార్లు మర్చిపోతుంటాం. కానీ దేవుడు భూమి విషయంలో మానవుని భాగం కూడా ఉండాలని మనల్ని ప్రేమించి ఆ బాధ్యత ఇచ్చాడు. అంతేగాని ఇక్కడ మనం గర్వించటానికి ఏమీలేదు.

**సృష్టిపై క్రైస్తవుని గృహనిర్వాహకత్వం :**

నవీన మానవుడు భూమిపై తన సొంత ఆస్తులను పెంచుకోవాలనే తాపత్రయంలో ఉన్నాడే కాని, ఈ సృష్టిని కాపాడాలి అనే ఆలోచనలో లేడు. అయితే కొంతమంది దురాశ, స్వార్థంతో అన్యాయంగా భూకబ్జాలు చేస్తున్నారు. దోచుకున్నాం, ఆస్తులు కూడగట్టుకున్నాం, ఆర్థికంగా అభివృద్ధి చెందాం అనే అపోహలో బ్రతికేస్తున్నారు. ఇది దేవునికి దిగులు పుట్టించే విషయం.

ఆదికాండములో చూస్తే దేవుడు ఆదామునకు సృష్టిని ఏలమని చెప్పాడు. తరువాత ఏదేను వనమును కాయుమని, సేద్యపరచమని పని ఇచ్చాడు. కాబట్టి మనం, ఆయన పనిని వృథా చేయకుండా, పాడుచేయకుండా ఆయన సృష్టిపై బాధ్యత వహించాలి.

మన పొరుగువారిని ప్రేమించటం కూడా గృహనిర్వాహకత్వంలో భాగమే. మన బాధ్యతారహితమైన పనుల వలన ప్రకృతి వనరులు తగ్గి, దాని ప్రభావం మన పొరుగువారి మీద పడుతుంది.

**విపత్తులపై మానవుని ప్రభావం :**

విపత్తులను వివరించేటప్పుడు సహజ విపత్తులు అనే పదం సహజంగానే వాడినప్పటికీ, దానిలో మానవ ప్రభావం చాలా వరకు మిళితమై ఉంటుంది.

ఉదాహరణకి వరదలు సంభవించడం సహజపరిణామంగా కనిపించినప్పటికీ, ప్రవాహ దిశలో ఉన్న అడవులను నరకటం వలన దాని తీవ్రత ఎక్కువ అవుతుంది అని గమనించాలి. కేరళ ప్రళయం ఈ కోవకు చెందిందే. మరియు అర్బన్ డెవలప్‌మెంట్ వలన నదీప్రవాహాలలో జరుగుతున్న మార్పులు, మనుష్యుల స్వార్థంతో జరుగుతున్న చెరువుల ఆక్రమణ ,ఇలా అనేక విధాలుగా విపత్తులు జరగటానికి మానవులు కారణం అవుతున్నారు. ఈ పర్యావరణానికి, మానవ జీవనవిధానం సమతుల్యంగా ఉన్నప్పుడే, మానవుడు ఈ భూమిమీద క్షేమంగా జీవించగలడు. ఎప్పుడైతే మానవుడు స్వలాభార్జన కోసం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తాడో, సమతుల్యం దెబ్బతిని, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

**విపత్తులపై క్రైస్తవుని స్పందన :**

విపత్తులు సంభవించినప్పుడు దానిని దేవుని దృక్పథంలో చూడటం కష్టమే. అది ఎందుకు సంభవించిందో కొన్నిసార్లు చెప్పటం కష్టమే కానీ, ఒకవేళ కలిగితే ఆ ప్రజల కొరకు, వారి పరిస్థితుల కొరకు ప్రార్థన చేసేవారిగా ఉండాలి.

• దేవుడు ఇంకను ప్రేమ, దయగల దేవుడిగానే ఉన్నాడని, విపత్తు బాధితుల గురించి దేవుడు విచారపడుతున్నాడని, చెడ్డ స్థితిని కూడా మంచిస్థితిగా మార్చగలిగే శక్తి దేవునికి ఉందని గ్రహించాలి. విపత్తులపై ఇటువంటి వైఖరి కలిగిఉండటం త్వరగా కోలుకోవడానికి సహకరిస్తుంది.

• మనకు మనదేవునితో మరియు దేవుని సృష్టితో ఉన్న సంబంధాన్ని అవగాహన చేసుకోవాలి. వ్యక్తిగతంగానో, సంఘంగానో మన సహాయసహకారాలు అందించాలి. అలాగే భవిష్యత్తులో ఇలాంటి మానవవిపత్తులు వచ్చినప్పుడు ఎలా స్పందించాలో అవగాహన కలిగి ఉండాలి.

• ఆపదలను ఆపడానికి మనం చేయగలిగేది తక్కువే అయినప్పటికీ వాటిని ఎదుర్కోవడంలో ప్రజలయొక్క సంసిద్ధతను, సామర్థ్యాన్ని పెంచవచ్చు. ఇటువంటి విధానాలు మనుష్యుల మధ్య పెంపొందాలి.

అలాగే, క్రీస్తు రెండవరాకడ వరకు ఇలాంటి విపత్తులు కలుగుతాయి అని దేవునివాక్యం చెప్తుంది. కాబట్టి ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు ఆయన రాకడ మరింత దగ్గర అయిందని గ్రహించి, దేవుని భయం కలిగి, మెలకువగా ఉండి, ప్రార్థన చేయాలి.

మనం దేవుని సృష్టిపై బాధ్యత వహించటం అనేది, మనం ఆరాధించే దేవునియందు, ఆయన పనియందు ప్రేమను వ్యక్తపరుస్తున్నాం అన్నదానికి సాదృశ్యం. దేవుని వాక్యాన్ని (సువార్తను) ఆత్మలరక్షణ కొరకు మాత్రమే పరిమితం చేయకూడదు. ఆయన సృష్టిని పర్యావరణపరంగా, వ్యవసాయపరంగా, సాంఘికపరంగా, శాస్త్రీయపరంగా, సౌందర్యపరంగా, వివేకపరమైన ఇతర బాధ్యతలను తీసుకొంటూ, అభివృద్ధి చెందించటం కూడా అందులో భాగమే. ఆయన ప్రణాళిక చొప్పున మనం చేసే ప్రతిపనిలో ఆయనను ప్రతిబింబిస్తూ, ఒక విశ్వాసిగా ఆయన సృష్టిపై ఇలాంటి దృష్టి నువ్వు, నేను కలిగి ఉండాలని దేవుడు ఇష్టపడుతున్నాడు.

కాబట్టి, దేవుని సృష్టిపై సరియైన క్రైస్తవ దృష్టి కలిగి, ఆయన మనకు అప్పగించిన బాధ్యతను ఎరిగి, దేవుని వాక్యపు సత్యాలను ఆచరణలో చూపిస్తూ, బాధ్యత కలిగిన పౌరులుగా, దేవుని మంచి గృహనిర్వాహకులుగా ఉంటూ, మన జీవితం ద్వారా ఆయనను ఘనపరచి మహిమపరుద్దాం.

– ఎస్. ఈశ్వర్,
మెహదీపట్నం జోన్.



# శక్తివంతమైనది తల్లి ప్రార్థన

"నేను ప్రపంచంలో ఎక్కడ ఉన్నప్పటికీ నా కొరకు ప్రార్థించే తల్లి ఉండడం, నాకెంతో ఆదరణనిస్తుంది"
– బిల్లీగ్రేహం

ప్రపంచ క్రైస్తవ చరిత్రలో గొప్ప నాయకుల ంగా చెప్పబడుచున్న అనేకమంది తమ తల్లుల ప్రార్థనలచే ప్రభావితం చేయబడినవారే. తన యవ్వన జీవితంలో అనేక వ్యసనాలకు లోనై దేవునికి దూరమైన అగస్టీన్ తిరిగి దేవుని వైపు మరలడానికి తోడ్పడింది అతని తల్లి మోనికా ప్రార్థన. అనేకమంది బిడ్డలు ఉన్నప్పటికీ వారిని క్రమశిక్షణలో పెంచి, వారికై ప్రార్థించి వారిలో ఇద్దరిని గొప్ప నాయకులుగా క్రైస్తవ సంఘానికి అందించింది సూసన్నా వెస్లీ. తన పిల్లలు చిన్నతనంలో ఉండగానే భర్తను కోల్పోయిన మేరీ బాల్ వాషింగ్టన్ యొక్క ప్రార్థన ద్వారా కుమారుడైన జార్జి వాషింగ్టన్ అమెరికా దేశపు తొలి అధ్యక్ష పదవిని చేపట్టాడు. దేవుని పరిచర్య నిమిత్తం తనను అత్యంత ప్రభావితం చేసినది తన తల్లే అని ప్రఖ్యాత సువార్తికుడు డాక్టర్ బిల్లీ గ్రేహం అనేకమార్లు తన తల్లిని, ఆమె ప్రార్థనల ను కొనియాడేవారు. వీరేకాకుండా అబ్రహాం లింకన్, మార్టిన్ లూథర్, డి.యల్.మూడీ, ఛార్లెస్ స్పర్జన్ మొదలగువారు తమ ఉన్నత స్థితికి కారణం తమ తల్లి ప్రార్థనలే అని పేర్కొనేవారు. ప్రతి సంవత్సరం మే 2 వ ఆదివారం నాడు మదర్స్-డే జరుపుకుంటున్న మనం, కొందరు మాతృమూర్తుల జీవితాలను జ్ఞాపకం చేసికొని, వారిని అనుకరించడం మన కుటుంబాలకు ఎంతో ఆశీర్వాదకరం.

**మోనిక :**

క్రీ.శ 337 లో ఉత్తర ఆఫ్రికా దేశములో జన్మించింది మోనిక. ఆమె తన పనిమనిషి ద్వారా క్రైస్తవ విశ్వాసములోనికి వచ్చింది. ఆమె పాట్రీషియస్ (Patricius) అనే క్రైస్తవేతరుని వివాహం చేసుకున్నది. తన భర్తను మార్చుడానికి ఆమె ప్రవర్తనలో మార్పు అవసరమని 1 పేతురు 3 వ అధ్యాయము ద్వారా గ్రహించింది. తన పట్టుదల, సహనము మరియు సాత్వికమైన పోరాటము ద్వారా మొదట తన అత్తను, ఆ తరువాత తన భర్తను క్రీస్తు కొరకు గెలిచింది. ఆమె తన కుటుంబ సభ్యులందరూ క్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించాలని వారి నిమిత్తమై అనుదినం ప్రార్థించేది. తన కుమారుడైన అగస్టీన్ ఉన్నత విద్యను అభ్యసించినందున అతడు మరి ఎక్కువగా దేవుని దగ్గరకు రాగలడని ఆశించింది మోనిక. కాని అగస్టీన్ యవ్వనస్తుడిగా లోకేచ్ఛలను అనుసరించి తల్లి హెచ్చరికల ను పెడచెవినపెట్టాడు. అతడు వివాహేతర సంబంధము కలిగి ఒక బిడ్డకు తండ్రి కూడా అయ్యాడు. క్రైస్తవ విల ంవలకు దూరమవుతున్న తన కుమారుని నిమిత్తమై దేవుని సన్నిధిలో ఎంతో గోజాడేది మోనిక. అగస్టీన్ ఇటలీ దేశానికి అధ్యాపకునిగా వెళ్ళినప్పుడు, అప్పటికే విధవరాలైన మోనిక అతనితోపాటు వెళ్ళింది. అక్కడ అగస్టీన్ రక్షణ పొంది, తన చర్చి పాస్టరు ఆంబ్రోస్ తో కలిసి

పరిచర్య చేయడం ఆమెకెంతో సంతోషాన్ని కలుగజేసింది.

మోనిక తన 56వ ఏట క్రీ.శ 387 లో మరణించింది. అగస్టీన్ తన తల్లిని గూర్చి ప్రస్తావిస్తూ "దేవుని దృష్టికి అనుకూలంగా నేను జీవించాలని నా తల్లి నా నిమిత్తమై కన్నీటితో ప్రార్థించేది" అని వివరించేవాడు. ఆమె తాను జీవించినపుడే తన ప్రార్థనలకు జవాబు పొంది ఎంతో సంతోషముతో ప్రభువు సన్నిధిని చేరింది.తన తల్లి మరణించినపుడు అగస్టీన్ వయస్సు 33 సంవత్సరాలు మాత్రమే. ఆ తరువాత దినాలలో అగస్టీన్ తన రక్షణ మరియు తన తల్లి ప్రార్థనల ప్రభావము యొక్క ప్రాముఖ్యతను గుర్తించాడు. పరిశుద్ధ అగస్టీన్ గా తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకున్నాడు. అనేక శతాబ్దాల తరువాత కూడా మార్టిన్ లూథర్ మరియు కాల్విన్ మొదలగువారు సంఘ సంస్కరణకై సెయింట్ అగస్టీన్ జీవితం ద్వారా సవాలు చేయబడ్డారు.

**సుసన్నా వెస్లీ :**

సుసన్నా 1669 వ సంవత్సరం జనవరి 20 న ఇంగ్లాండ్ లోని ఒక గ్రామీణ ప్రాంతంలో జన్మించింది. ఆమె ఎంతో జ్ఞానము కలిగిన, అందమైన స్త్రీ. ఆమె ఇంటివద్దనే విద్యను అభ్యసించింది. తన 20 వ ఏట సుసన్నాకు శామ్యూల్ వెస్లీ అనే పాస్టరుతో వివాహం జరిగింది. శామ్యూల్ వేదాంత విద్యలో పండితుడు మరియు కవి. వారికి 19 మంది సంతానం కలిగారు. కాని 9 మంది పురిటిలోనే మరణించారు. శారీరక బలహీనత, అనుదిన జీవితములోని ఒత్తిడులతో ఆమె తన జీవితములో ఎక్కువ దినాలు అనారోగ్యంతో వుండేది. పెద్ద కుటుంబం కావడంతో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చేది. అంతేకాకుండా మతపరమైన, రాజకీయ సంబంధమైన విషయాలలో భార్యభర్తలిద్దరికీ తరచూ మనస్పర్థలు వచ్చేవి. శామ్యూల్ తన సంఘము వారితో కఠినముగా మరియు నియమ నిబద్ధతలు కలిగి ప్రవర్తించుట వలన వారిలో అనేకులు అతనిని ద్వేషించేవారు. వారి గృహము కూడా ఒక మారు అగ్నికి ఆహుతి కాబడింది.

ఇంత పెద్ద కుటుంబాన్ని సంరక్షిస్తూ పిల్లలందరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దటానికి సుసన్నా గృహానికి సంబంధించి అనేక కఠినమైన నిబంధనలను రూపొందించింది. వారు చేయవలసిన రోజువారీ పనులన్నిటికీ ఒక పట్టికను రూపొందించేది. వాటిని ఉల్లంఘించిన వారికి తగిన శిక్ష ఉండేది. ప్రతి బిడ్డా క్రైస్తవ ప్రవర్తనను అలవరచుకొనునట్లు కృషిచేసేది. ఆమె ప్రతి బిడ్డ కొరకు కొంత సమయం కేటాయించేది. ఈ విషయాలన్నీ జాన్ వెస్లీ తాను పెరిగి పెద్దవాడయిన పిమ్మట స్వయంగా వెల్లడించాడు.

ప్రతి దినం సాయంత్రంపూట తమ గృహంలో ప్రార్థనా కూడికను నిర్వహించేది. అక్కడ కుటుంబమంతా పాటలు పాడి, ప్రార్థించేవారు. శామ్యూల్ వ్రాసిన చిన్న ప్రసంగాలను సుసన్నా వారికి చదివి వినిపించేది. ఆమె తన ఇంట్లో ఒక లైబ్రరీని కుటుంబం కొరకు ఏర్పాటు చేసింది. ఈ విషయం తెలిసిన అనేకమంది అక్కడకు వచ్చి పుస్తకాలను చదివేవారు.

శామ్యూల్ ఏప్రిల్ 25, 1735 లో మరణించేనాటికి వారు ఎంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారు. ఆ తరువాత ఆమె తన జీవితాన్ని పిల్లలపై ఆధారపడి గడిపింది. సుసన్నా తన కుమార్తె కుటుంబంతో వుండగా తన కుమారులు జాన్ మరియు ఛార్లెస్ లు పరిచర్య నిమిత్తం అమెరికా దేశానికి వెళ్ళారు. ఆ తర్వాత వారు లండన్ లో పరిచర్యను ప్రారంభించారు. జాన్ వెస్లీ మెథడిస్ట్ సంఘ వ్యవస్థాపకుడు. ఛార్లెస్ వెస్లీ కూడా మెథడిస్ట్ నాయకుడిగా వుండి దాదాపు 6,000 కు పైగా కీర్తనలను రచించాడు. సుసన్నా తన శేషజీవితాన్ని క్రీస్తు పరిచర్యలో గడిపింది. ఆమె జూలై 23, 1742 లో మరణించింది.

దేవుని పని కొరకు తన బిడ్డలను తయారు చేసిన సుసన్నా పరిచర్య, క్రైస్తవ తల్లులందరికీ ఒక మాదిరిగా మిగిలిపోయింది. "నాకు ఇచ్చిన చిన్న స్థలంలోనే దేవుని మహిమ నిమిత్తం నేను సర్దుకొని జీవిస్తాను" అని తన చిన్న కోరికను వ్యక్తపరిచే సుసన్నా వారసత్వం అన్ని తరాల తల్లులకు స్ఫూర్తి.

**మేరీ బాల్ వాషింగ్టన్ :**

మేరీ బాల్ నవంబర్ 30, 1708 వ సంవత్సరంలో వర్జీనియాలో జన్మించింది. ఆమె తన 12 వ ఏట తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా విడవబడింది. ఆమెకు జార్జి ఎస్కిరిడ్జ్ అనే న్యాయవాది సంరక్షకునిగా ఉండేవారు. మేరీకి తన 22 వ ఏట మార్చి 1731 వ సంవత్సరంలో అగస్టీన్ వాషింగ్టన్ అనే వ్యాపారితో వివాహం జరిగింది. వారికి కలిగిన సంతానంలో జార్జ్ వాషింగ్టన్ పెద్దవాడు. జార్జ్ వాషింగ్టన్ కు 11 ఏళ్ల ప్రాయంలో అతని తండ్రి అగస్టీన్ మరణించాడు.

మేరీ వారికి గల 276 ఎకరాల పొలాన్ని పిల్లలు పెద్దయ్యేవరకు తానే స్వయంగా చూసుకునేది. జార్జి వాషింగ్టన్ స్వతంత్ర అమెరికా దేశానికి మొదటి అధ్యక్షునిగా 1789 లో

నియమించచబడ్డాడు. ఆమె కుమారులు అందరూ దేశంలో ప్రముఖ స్థానాలలో పనిచేసారు. ఆమె తన చివరి దినాలలో కాన్సర్ వ్యాధితో మరణించింది. ఆమె మరణించే ముందు తనను దర్శించడానికి వచ్చిన జార్జ్ వాషింగ్టన్ తో "నీవు వెళ్లి పరలోకము నీ కొరకు ఉద్దేశించిన పనిని పూర్తి చేయి. పరలోకము మరియు తల్లి యొక్క ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ నీతో వుంటాయి" అని దీవించింది. ఆమెకు తన గృహం లోని " ప్రేయర్ రాక్ " అనే స్థలము ఎంతో ప్రియమైనది. అక్కడ ఆమె అనుదినం ప్రార్థన, వాక్య ధ్యానంతో కొంత సమయాన్ని గడిపేది.

అమెరికా దేశపు మొదటి అధ్యక్షుని తల్లిగా, ప్రార్థనాపరురాలిగా పేరు గాంచిన మేరీ బాల్ పేరిట అనేక స్మృతి చిహ్నాలు ఆమె నివసించిన ఫ్రెడరిక్‌బర్గ్ మరియు వర్జీనియాలో స్థాపించబడ్డాయి. తన తల్లిని గూర్చి జార్జ్ వాషింగ్టన్ ఈవిధంగా అంటారు "నేను చూసిన వ్యక్తులందరిలో అందమైనది నా తల్లి. నేనేమైఉన్నానో అది నా తల్లి వలననే, నా జీవితంలో నా నైతిక, మేథోపరమైన మరియు భౌతిక విద్యను నేను ఆమె ద్వారానే పొందగలిగాను".

**మోరో గ్రేహం :**

మోరో గ్రేహం ఫిబ్రవరి 23, 1892 లో నార్త్ కరోలినాలోని షార్లెట్ (charlotte) లో జన్మించింది. ఆమె 1916లో ఫ్రాంక్లిన్ గ్రేహం అనే డైరీ ఫర్మ్ యజమానిని వివాహం చేసుకొంది. ఆమె అక్కడి ప్రెస్బిటేరియన్ చర్చి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేది. క్వయిర్ లో పాటలు పాడేది. సండేస్కూల్ పిల్లలకు పాటలు నేర్పించేది. ఆమెకు బిల్లీ, కేథరీన్, మెల్విన్, జేన్ అనే నలుగురు పిల్లలు జన్మించారు. గ్రేహం కుటుంబానికి వారసత్వంగా వచ్చిన డైరీ ఫర్మ్ లో వారు రోజువారీ పనులతో ఎంతో బిజీగా వుండేవారు.

బిల్లీ గ్రేహం తన జీవితాన్ని మలచటంలో తల్లి పాత్రను గురించి పలుమార్లు ప్రస్తావించేవారు. ఆయన తన క్రూసేడ్స్ లో కుటుంబం గురించి ఒక్క ప్రసంగం అయినా తప్పనిసరిగా చేస్తూఉండేవారు. తాను నిరాశా, నిస్పృహలో ఉన్న సమయంలో కుటుంబంలో పొందిన ఆదరణను గుర్తుచేసుకునేవారు. "ఆ దినాలలో మా కుటుంబంలో ఎంతో సంఘీభావం వుండేది. మేము ఒకరి పట్ల ఒకరం ఎంతో శ్రద్ధ కలిగి వుండేవాళ్ళం. మేమందరమూ కలిసి పనిచేయడానికి ఇష్టపడేవారం. "కోడి తన పిల్లలను సంరక్షించునట్లు" అని యేసు పలికిన మాటలయొక్క చిత్ర రూపానికి నా తల్లి సరిగ్గా సరిపోతుంది. మేము భోజనపు బల్ల మరియు రేడియో దగ్గర మాత్రమే కాకుండా, దినంలో అనేకమార్లు అందరం కలిసి ఉండేలా ఆమె చూసేది. ఆమె చుట్టూ, మా తండ్రి చుట్టూ చేరి బైబిల్ కథలని వినేలా మమ్మల్ని ప్రోత్సహించేది. కుటుంబ ప్రార్థన విషయంలో మరియు దేవుని సన్నిధిని కలిగి నడచుకొనునట్లు ఎంతో జాగ్రత్త వహించేది.

తన తల్లి ఆగష్టు 16,1981లో మరణించినపుడు బిల్లీ గ్రేహం ఈవిధంగా పలికారు. " ఆమె మరణవార్త వినగానే నేను ఏడ్చాను. కాని అదే సమయంలో ఎంతో సంతోషించాను. నా జీవితాన్ని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తులందరిలో నా తల్లి ముఖ్యమైనది. ఈ దినాలన్నిటిలో నన్ను, నా కుటుంబాన్ని నా తల్లి ప్రార్థనలే సంరక్షించి దేవుని మార్గంలో నడిపించాయి". 2003వ సంవత్సరంలో మదర్స్-డే సందర్భంగా మాట్లాడుతూ " నా తల్లిదండ్రులు ఎక్కువ విద్యావంతులు కారు. కాని నా తల్లి దైవికమైన స్త్రీ. ఆమె ఎప్పుడూ మాతో దేవుని సంగతులే మాట్లాడేది.మాతో కలిసి ప్రార్థించేది. నేను ఇప్పుడు వెనుతిరిగి చూసుకుంటే ఆమె మాగురించి చేసిన అనేక పనులు జ్ఞాపకం వస్తున్నాయి. నేను బైబిల్ స్కూల్లో చదివేటప్పుడు నా తల్లిదండ్రులు ప్రతిదినము మేడపైన నా గదిలో ఉదయం పది గంటలకు మోకరించి ప్రార్థించేవారు" అని పలికారు.

"దే కాల్ మి మదర్ గ్రేహం" అనే పుస్తకంలో తన జీవిత విశేషాలను, పరిచర్యలో బిల్లీ గ్రేహం తల్లిగా తాను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు మోరో గ్రేహం. ఆమె మరణించిన తరువాత ఆమె నివసించిన గృహం "బిల్లీ గ్రేహం లైబ్రరీ" గా మార్చబడింది.

**ముగింపు :**

తల్లి ప్రార్థన కుటుంబానికి ఎంతో దీవెన. తల్లులు బిడ్డలకు భౌతిక అవసరాలను తీర్చటమే కాకుండా ఆధ్యాత్మిక అవసరతలు తీర్చుటకు వారితో తగినంత సమయం గడపాలి. తన బిడ్డలను దైవికమైన శిక్షణలోనికి నడిపించుటలో, వారిని సంఘానికి మరియు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుటలో ప్రతీ తల్లీ తన వంతు బాధ్యతను గుర్తించాలి. వారికొరకు అనునిత్యమూ ప్రార్థిస్తూ ధన్యచరితులు కావాలి.

**- సహోదరి. రూత్ వినయ్,**
**రంగారెడ్డి జిల్లా.**




# Kneeology

You might have heard so many lectures or seminars on prayer and probably you might have read a number of articles on prayer.... please add to your reading list this article too.

Prayer is a beautiful time. We cannot compare prayer time with any other thing.

Everyday either it is in the morning or in the evening or during the night that we will spend some time in prayer.

" Oh He is waiting for me, He is going to hear my prayer" with that view one has to rush in for prayer.

One should love to sit at His feet with a determination not to leave this feet for hours together.

When a person bows down and kneels at His feet it will show his dependency on Him. When you kneel before Him. without uttering a word but properly praying Him for what He is then definitely you will feel His presence and tears will rundown from your eyes.

Then you can say "Oh Lord thank you.... " Then you can ask Him tenderly "Lord which prayer request am I to pray for" ?

Then definitely the Lord would reveal to us for whom should we pray and for which purpose. The lord will definitely show the specific person and his or her needs. Then we can follow it up with our own personal prayer dairy.

Friends! pray with passion. There is no restriction to ask God. You can ask anything. Share your burden and He will be sympathetic to your tears.

For example parents will be happy to know from their children what they want. When the child opens up his mouth and expresses the need, the father will be happy to grant the child's request provided it does no harm to His child. So also the Heavenly Father is waiting to hear our prayers.

One should really experience the prayer life and enjoy His presence daily.

We often think of prayer as a means of calling upon our heavenly angel, saying "Give me this. I need that. I want this." Or we think of prayer as calling upon our heavenly lifeguard. "Lord, I'm drowning. Help me! Save me!" But this isn't how we should pray. Prayer should be something we do on a continual basis, Addressed to our Heavenly

Father, not just when we want something or when we are in trouble. Infact, it should be as automatic to us as breathing.

It's not a shopping mall to visit every week, visit daily and enjoy His presence. Leave selfish attitude and hold His feet, if we have desire to pray, He will give us more fruitful life, God is always waiting to bless you. Many times we think that God is not endeavouring our prayers. Don't get discouraged. Instead of complaining, just tell the Lord that I want to see your face, you know my problems and You bless me. Always be thankful to God. Remember the answered prayers in your life and then you can spend more time in prayer. You can be a source of encouragement to others and you can grow in your spirutual life.

God has called man to be the head of the family, and the revival of prayer must begin with us. If we take our place in society and in our family and, if we call on God in prayer, God will show us great and mighty things, which we have not seen before (Jer. 33:3), The abundant life is connected to our prayer life. (Jhon 10:10). Some people's prayer life only consists of making it from crisis to crisis. Thank God, we can go to the Lord in crisis. But we ought to live in the place where we can take care of issues before they ever become crises.

It is very easy to make people feel "guilty" about their failure in prayer. It is a proven fact that kneeology will do far more good than this entire world's theology. It is said that the army of God advances on its knees. As Christian soldiers, we should all be "prayer warriors," not "prayer paupers," If we go out into spiritual battle with only five minutes of prayer a day, we are like a soldier going into the battle with only a slingshot. It is true that Satan hinders prayer, but prayer also hinders Satan.

We often do not pray until a small problem has grown large, perhaps out of control. Instead of placing our problems in God's hands, we habitually hope they will all "just work themselves out" somehow. It is always better to involve God in our problems. Often our priorites are out of balance and other things and other people seem more important to us. When we become more focused on the things of this world than upon the promises of God, God is easily crowded out. Whenever we place other things ahead of God, He looks upon this as the sin of idolatry. He says, "But seek ye first the kingdom of God, and His righteousness; and all these things shall be added unto you" (Matthew 6:33).

Tools for a More Effective Prayer Life : Planning, Prayer Note Book, Environment, Quite Place to Pray, Pray Naturally.

Prayer is not a "gadget" we use when nothing else works. Prayer is the Father's invitation to visit Him. Prayer should come before anything else, not as an afterthought. Prayer is the lubricant in the machinery of life. Jesus recognized there would be times when men would not really quite believe that their prayers would be answered, and as a result He gave much instruction and encouragement in prayer. He often repeated in one form or another that we are to "have faith in God" (Mark 11:22), and that "all things are possible with God" (Mark 10:27).

Jesus prayed alone : Matt.6:6, Mark 1:35, Matt 14:23, Luke 5:16, Luke 6:12, Luke 9:18, Luke 22:39-41.

Thank Christ Jesus our Lord, who strengthened me, because He counted me faithful, putting me into the ministry. (1 Tim 1:12).

**-Sis. Elizabeth S,**
**Lady Staff Co-Ordinator,**
**Ranga Reddy Dist.**



# Dental Care

Health Care

(దంత సంరక్షణ)

మన దంతాలను శుభ్రంగా ఉంచుకోవడం, చిగుర్లు, నాలుకను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. మనం తీసుకునే ఆహారం సరిగ్గా నమలడానికి, దంతాలు దృఢంగా ఉండటం చాలా అవసరం. మన నోటి నుండి దుర్వాసన రాకుండా, పంటినొప్పి, చిగుర్ల వాపు లాంటివి మనలను ఇబ్బంది పెట్టకుండా ఉండాలంటే మన నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దంత వైద్యుని దగ్గర చెక్‌అప్ చేయించుకోవడం చాలా ముఖ్యం.

సాధారణంగా దంత సంరక్షణ గురించి మనకు కొన్ని సందేహాలు ఉంటాయి. అవేంటో చూడడానికి ప్రయత్నం చేద్దాం. మనము రెగ్యులర్‌గా డెంటల్ చెక్‌అప్‌కు వెళ్ళటం అవసరమా? ఎన్ని నెలలకు ఒకసారి వెళ్ళాలి?

మనము ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుని దగ్గరకు వెళ్ళి పరీక్ష చేయించుకోవాలి. పంటి చుట్టూ ఉండే (Plague) గారను తొలగించుకోవడానికి, ఎక్కడైనా పుచ్చు ఉందేమో చూడడానికి, చిగుర్లకు సంబంధించిన వ్యాధులు, నాలుక ఆరోగ్యం బాగుందా లేదా అనేది చెక్ చేయించుకోవడానికి మనం దంత వైద్యుని సంప్రదించాలి. కొన్నిసార్లు పంటికి, పంటికి మధ్యలో ఉండే పుచ్చు (Dental Caries) మనకు తెలియకపోవచ్చు. కాని రెగ్యులర్‌గా చెక్‌అప్ చేయించుకుంటూ ఉంటే పుచ్చు ఎక్కువవడం వల్ల వచ్చే నొప్పి, వాపు ముందుగానే మనం నివారించవచ్చు.

దంత సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు ఏంటో ఒకసారి చూద్దాం.

♦ ప్రతి రోజు దంతాలను Soft Bristles ఉండే బ్రష్‌తో శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకునే విధానం దంత వైద్యుని సంప్రదించి తెలుసుకోవాలి. పళ్ళను అడ్డంగా రుద్దకూడదు. (బ్రష్ చేసేటప్పుడు)

♦ దంతాలు ఆరోగ్యంగా ఉన్నవారు సంవత్సరానికి ఒకసారి, గార (Plague) ఎక్కువగా ఉన్నవారు ఆరు నెలలకు ఒకసారి పళ్ళు శుభ్రం చేయించుకోవాలి. (Scaling)

♦ పంటి మీద పుచ్చు ఉన్నట్లు గమనిస్తే వెంటనే వెళ్ళి వైద్యం చేయించుకోవాలి. దంత వైద్యులు పుచ్చు తీసి, అవసరమైన మెటీరియల్‌తో ఫిల్లింగ్ చేస్తారు. (Restoration)

♦ చిగురు వాపు, చిగుర్ల నుండి రక్తం రావడం గమనించినపుడు దంత వైద్యుని సంప్రదించడంలో అశ్రద్ధ చేయకూడదు.

♦ ఏదైనా ఆహారం తీసుకున్న వెంటనే నోటిని శుభ్రపరచుకోవడం చాలా ముఖ్యం.

♦ ఏదైనా పంటి సమస్య వచ్చినప్పుడు దంత వైద్యుని సలహా మేరకు మాత్రమే వాడాలి కానీ, మెడికల్ షాప్‌కు వెళ్ళి మెడిసిన్స్ వాడటం వల్ల సమస్యకు (Root Cause) అసలు కారణం అనేది తీసివెయ్యలేము, సమస్య తగ్గదు.

♦ ఏదైనా కారణం వల్ల పళ్ళు తీయించుకోవలసి వస్తే వాటిని రీప్లేస్ చేయించుకోవడం, అంటే కట్టించుకోవడం చాలా ముఖ్యం.

♦ ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రష్‌ను మార్చాలి.

♦ బ్రష్ చేరలేని స్థలాలను (పంటికి పంటికి మధ్య) Flossing ద్వారా శుభ్రపరచుకోవాలి.

♦ నీరు ఎక్కువ త్రాగాలి.

**పంటికి సంబంధించిన సాధారణ సమస్యలు వాటి పరిష్కారాలు చూద్దాం.**

**Dental Caries పుచ్చుపన్ను :**

మనం తిన్న ఆహారం పంటి మీద నుండి శుభ్రం చేయకపోవడం వల్ల అక్కడ బ్యాక్టీరియా చేరి పుచ్చు మొదలవుతుంది.

స్టార్టింగ్ స్టేజ్‌లో చూపించుకుంటే ఫిల్లింగ్ సరిపోతుంది. అశ్రద్ధ చేస్తే రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ చేస్తారు. పంటి లోపల శుభ్రం చేస్తారు. అది కూడా అశ్రద్ధ చేస్తే పన్ను తీయవలసి వస్తుంది.

**Gingivitis, Periodontitis చిగుర్లకు సంబంధించిన వ్యాధులు :**

గార ఎక్కువ ఉన్నప్పుడు క్లీనింగ్ (Scaling) చేస్తారు. అవసరాన్ని బట్టి పంటి చుట్టూ ఉండే బోన్ హెల్త్‌ని బట్టి Flap Surgery (చిగుర్ల Surgery) చేయవలసి ఉంటుంది.

**Missing Teeth :**

పళ్ళు ఊడిపోవడం, తీసెయ్యడం వంటివి జరిగినప్పుడు పేషెంట్ కండీషన్‌ని బట్టి వాటిని రీప్లేస్ చేయడం జరుగుతుంది. వాటిలో తీసిపెట్టుకునేవి, ఫిక్స్‌డ్ పళ్ళు, ఇంప్లాంట్స్ ఇలా అవసరాన్ని బట్టి చేస్తారు. కొన్ని సమస్యలకు అవసరమైన పరీక్షలు (Investigations) చేసి (X-ray) లాంటివి, దానిని బట్టి వైద్యం చేయటం జరుగుతుంది.


ఈ విధంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, దంతవైద్యుని సలహాలు పాటించడం వల్ల మన నోటిని, తద్వారా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

- డా॥ వినీల పవన్ కుమార్, డెంటిస్ట్
బి.హెచ్.ఇ.ఎల్. జోన్, రంగారెడ్డి జిల్లా.

PUZZLE



# యోబు గ్రంథము



**నిలువు : -**

1. దుష్టత్వము విడుచుట దీనికి సమానము.
2. భక్తిహీనుల సంతోషము ఎంత కాలము నిలుస్తుంది ?
3. యోబును చేయి చాపి మొత్తమని దేవునికి చూపించినవాడు
4. ఏ కన్నైననూ తనను చూడదని సందె చీకటి కొరకు కనిపెట్టువాడు
7. ఇతను దేవుని చేత త్రోసివేయబడడు.
8. యోబు పెద్ద కుమార్తె
10. యోబు లోనికి చొచ్చిన దేవుని ఆయుధాలు
11. యోబు తలకు పైగా ప్రకాశించినది
12. శూన్యముపైని భూమిని వ్రేలాడచేసెను అను మాట ఈ అధ్యాయములో గలదు.

**అడ్డం : -**

5. ఈ విషయములలో యోబు తన కన్నులతో నిబంధన చేసికొన్నాడు
6. దేవుని నోటి మాటలను యోబు దేనికంటే ఎక్కువగా ఎంచాడు ?
8. దేవునికి కలిగియున్న బాహు బలము నీకు కలదా ? అని యోబు ను అడిగినవాడు
9. యోబు తన మొదటి స్థితిని ఇలా వర్ణించాడు
11 యోబు ఎవరితో వాదింపగోరాడు ?
13. దిక్కు లేని వారికి మార్గదర్శి (call him back)
14. యోబుతో యుద్ధము చేయుటకై పంక్తులు తీరినవారు.
15. దేవునితో సహవాసము చేస్తే కలిగేది.
16. 'దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా' అని యోబును ప్రశ్నించినవాడు (call him back)

Please send your answers to editorvv2018@gmail.com on or before 25th of this month.

## విజేతలు

1. టి. బెంజమిన్ ఫ్రాంక్లిన్, నాచారం జోన్
2. డి. తిరుమల, జమ్మికుంట
3. జి. రాజేంద్ర, మెట్‌పల్లి
4. కె. రామారావు, ఐ.డి.పి.యల్ జోన్
5. యం. ఇమ్మానుయేలు, సంగారెడ్డి
6. యన్. అమర్, నాచారం
7. ఎ. వినోద్ బాబు, ఎల్.బి. నగర్
8. బి. మహేష్, లక్సెట్టిపేట్
9. బి. కృపాజాన్ మార్క్, లక్సెట్టిపేట్
10. కె. మేరీ స్వర్ణ ప్రియ, మంచిర్యాల
11. యం. డానియేల్, యన్.ఐ.టి. వరంగల్
12. జి. ప్రశాంతి, వరంగల్

### సెప్టెంబర్ '18 సరియైన సమాధానములు

**నిలువు**

1.ఎఫెసు
2.రెండు సంవత్సరములు
3.సంఘము
4.వైద్యుడు
6.అనేక శ్రమలు
8.సద్దూ కయ్యులు
9.తిమోతి
11.మారు మనస్సు
14.అగ్రిప్ప

**అడ్డం**

5.ఎలుమ
7.సంఘములు
9.ద్యుపతి
10.రోమా
12.అంతియొకయ
13.అద్రియ సముద్రము
15.అన్నపానములు

- Sis. Aruna Ravi Kumar, Staff, Kamareddy.

**"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" మత్తయి 5:16**

ప్రియమైన UESI - TS సభ్యులందరికి ప్రభువైన క్రీస్తు నామములో శుభములు.

మన UESI పరిచర్య 65వ వసంతంలోనికి అడుగుపెట్టింది, దేవాది దేవునికి వందనములు. అగాధములోనికి కొట్టుకుపోతున్న నాలాంటి అనేకమందిని విద్యార్థి దశలోనే ఆయనవైపుకు తిప్పుకోవడానికి దేవుడు ఈ పరిచర్యను ఎంతగానో వాడుకుంటున్నాడు. మన పూర్వీకులు వేసిన పునాది ముఖ్యముగా వారి నిరాడంబర జీవిత విధానము మరియు అన్నిటికీ ప్రార్థనలో దేవుని కనిపెట్టడము, వారు పాటించిన Faith పాలసీ మనకెంతో ఆదర్శమైనవి. Matt 5:16 లో చెప్పినట్లుగా వారి పనుల ద్వారా, వారి జీవితముల ద్వారా దేవుని మహిమ పరచి, తరువాతి తరానికి ఆ జ్వాలను అందించారు. మరో మాటలో చెప్పాలంటే UESI ని తమ సొంత సంతానంలో భాగముగా లేదా సంతానము కన్న ఎక్కువగా చూసుకున్నారు. మరి ఇప్పటి పరిస్థితులు ఎలా వున్నాయ్? అప్పటి ఇప్పటి తరములను చూసిన వారిలో చాలామంది అభిప్రాయము చూస్తే మనకు చాలా నిరుత్సాహము కలుగుతుంది. అప్పటి ప్రేమ, ఆప్యాయత, పరిచర్య పట్ల భారము, అంకితభావం తగ్గినట్లుగా చూస్తున్నాము. ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యముగా న్యాయస్థానాలు కూడా ధర్మాన్ని నీరుగారుస్తూ, నైతికతకు స్థానము లేకుండా ఉన్న ఈ సమయంలో మన మీద మరింత బాధ్యత వున్నది. ఈ Confused Generation లో ప్రభువు కొరకు నిలబడే వ్యక్తులముగా ముఖ్యముగా మన EU పరిచర్యను ముందుకు తీసుకువెళ్ళడానికి విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ మరియు స్టాఫ్ అందరమూ మన పూర్వీకుల వలె మన హృదయాన్ని, బలాన్ని, ధనాన్ని ఆయన కొరకే వెచ్చించడము ద్వారా దేవునికి మహిమ తీసుకొద్దాము.

**స్తుతించండి :**

1. స్టాఫ్‌కు సకాలంలో జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి
2. స్టడీ సెంటర్ తరువాతి ఫేజ్ నిర్మాణము గురించి ఇప్పటి వరకు వచ్చిన రూ. 22లక్షలు,

**ప్రార్థించండి :**

1. ప్రతినెల బడ్జెట్ రూ. 7లక్షల కొరకు, అన్ని EGFs వారు పంపించే Amount పెంచులాగున
2. స్టాఫ్ ఫ్యామిలీకి కోటగిరి నందు ట్రైనింగ్ మరియు Pending Insurance ప్రీమియం కొరకు అవసరమైన రూ. 65,000/-
3. స్టడీ సెంటర్ డైనింగ్ హాల్ మరియు మీటింగ్ హాల్ పనులు మొదలుపెట్టులాగున

ప్రశ్న : మన EU/EGF లోకల్ ప్రోగ్రామ్స్‌లో వచ్చిన ఆఫరింగ్స్ ఎక్కడికి పంపించాలి ?
జవాబు : UESI TS రాష్ట్ర Missions ఫండ్‌కి పంపించండి.


ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
D. Anil Kumar
డి. అనీల్ కుమార్

**UESI-TS MONTHLY REQUIREMENT - Rs. 7.2 Lacs.**

**SEPTEMBER - 2018**

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| Opening Balance | 357:00 | Field Staff HRA,CA,TA | 1,91,346:00 |
| General Fund | 4,64,981:00 | Field Staff Salaries | 2,39,034:00 |
| Staff Support | 56,000:00 | Office Staff Salaries | 40,750:00 |
| SWF | 6,347:00 | Repairs and Maintenance | 15,755:00 |
| | | Office Rent & Maintenance | 12,800:00 |
| | | TS-EGF | 3,000:00 |
| | | UESI | 25,000:00 |
| TOTAL | 5,27,685:00 | TOTAL | 5,27,685:00 |

# I am waiting for you...



My heart was crumbling and my legs were shaking
being seated and reclined to a
dirt wall, at there, thoughts in my mind were running like an
Amazon river.
My situations were getting so bad day by day,the
unwiseness of my mind has obliged me to follow worldly luxuries
by being detached from my father's house
I am younger son of my father,
I am eating pod left by pigs.
I lost my peace and harmony, joy and jubilee, except
agony and hurt to my soul.
My days melted like snow in sun light and,
evaporated like water in a boiling pot
It was an ordeal to me.
Then I made up my mind to return my father's house
not as a son but slave, but to my surprise, my father has been
eagerly waiting for me.
While I was still in the way of drawing near to my
father's house,
My father saw me and had great compassion
ran and fell on my neck and kissed me.
When I experienced my father's forgiveness and His
great love, without my
knowledge my heart was poured out, my tears welled up and
streamed down......

**- RAJKUMAR KORALLA**

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.